


# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక




సంపుటి: 5 సంచిక: 29, పేజీలు - 08
గురువారం, జులై 3, 2025 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## నేరాలు చేస్తే అమెరికా పౌరులైనా వదలం దేశం దాటిస్తాం

**- ఫ్లోరిడాలోని వలసదారుల నిర్బంధ కేంద్రంలో ట్రంప్ వ్యాఖ్యలు**



**న్యూయార్క్** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. తీవ్రమైన నేరాలకు పాల్పడే అమెరికా పౌరులను కూడా దేశం నుంచి బహిష్కరించాలనే కొత్త ఆలోచనను ఆయన తాజాగా బయటపెట్టారు. అయితే, ఈ ప్రతిపాదన 2లో..

## బానిసత్వం కంటే జైల్లో ఉండటమే మేలు

**- పాక్ పాలకులపై మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ధ్వజం**



ఇస్లామాబాద్ (ప్రశ్న న్యూస్) పాకిస్థాన్ పాలకులు నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని, వారి బానిసత్వంలో మగ్గిపోవడం కంటే జైలులోని చీకటి గదిలో జీవించడానికే తాను ఇష్టపడతానని మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం జైలు జీవితం గడుపుతున్న ఆయన, 2లో..

## పాశమైలారం ఘటనపై నిపుణుల కమిటీ

**- ప్రమాద కారణాలు, భద్రతా వైఫల్యాలపై దర్యాప్తునకు ఆదేశాలు**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని రసాయన కర్మాగారంలో సంభవించిన భారీ పేలుడు ఘటనపై తెలంగాణ ప్రభుత్వం సీరియస్‌గా స్పందించింది. ఈ ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు నిర్వహించేందుకు నలుగురు సభ్యులతో కూడిన ఉన్నతస్థాయి నిపుణుల కమిటీని ఏర్పాటు 2లో..

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ వైద్యులు సేవలు అందించాలి



**- కార్పొరేట్ వైద్యులు నెలకు ఒకసారైనా ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవ చేయాలని విజ్ఞప్తి**
**- ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచినట్లు వెల్లడి**
**- రూ. 3 వేల కోట్లతో ఉస్మానియాకు కొత్త భవనం, నిమ్స్‌లో మరో 2 వేల పడకలు**
**- డిసెంబర్ 9 నాటికి రాష్ట్రవ్యాప్తంగా 7 వేల పడకలతో కొత్త ఆసుపత్రులు**




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ బంజారాహిల్స్ లో కొత్తగా నిర్మించిన ఏఐజీ ఆసుపత్రి భవన సముదాయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం మధ్యాహ్నం ప్రారంభించారు. అనంతరం ఆయన మట్లాడారు. వైద్యరంగంలో ప్రభుత్వం సాధించిన పురోగతిని వివరించారు. మెడికల్ టూరిజానికి హైదరాబాద్ హబ్ గా మారిందని పేర్కొన్నారు. ఫార్మా సూటికల్స్ రంగంలో హైదరాబాద్ ఇప్పటికే అత్యుత్తమ నగరంగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు సాధించిందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నాలుగు కోవిడ్ వ్యాక్సిన్లు ఇక్కడే తయారయ్యాయనీ గుర్తు చేశారు. 1961లో అప్పటి కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్ లో ఐడీపీఎల్ ఏర్పాటు చేసిందని, దాని వల్లే ఫార్మారంగంలో హైదరాబాద్ అగ్రస్థానానికి ఎదిగిందని అన్నారు.దాదాపుగా 66 దేశాల నుంచి వ్యాధిగ్రస్తులు ట్రీట్మెంట్ కోసం హైదరాబాద్ కు వస్తోన్నారని రేవంత్ రెడ్డి అన్నారు. వచ్చే వందేళ్లల్లో తెలంగాణ సాధించాల్సిన పురోగతిపై ఓ విజన్ డాక్యుమెంట్ తయారు చేయనున్నామని, ఇందులో హెల్త్ టూరిజానికి అధిక ప్రాధాన్యత ఇస్తోన్నామని చెప్పారు. ఈ హెల్త్ టూరిజం హబ్ గా తీర్చిదిద్దడంలో భాగంగా డాక్టర్ నోరి దత్తాత్రేయుడిని హెల్త్ అడ్వైజర్ గా అపాయింట్ చేశామని ఆయన పేర్కొన్నారు. హెల్త్ విజన్ డాక్యుమెంట్ కు రూపకల్పన చేయడంలో సహకరించాలని, ఇందులో భాగస్వామ్యులు కావాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి.. డాక్టర్ నాగేశ్వర్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించాలనే ఉద్దేశంతో గతంలో డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టిందని రేవంత్ గుర్తు చేశారు. పేదల వైద్యానికి తమ ప్రభుత్వం వెనుకాడట్లేదని, తమ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత 1,400 కోట్ల 2లో..

# కర్ణాటక ముఖ్యమంత్రి మార్పు ఊహాగానాలకు తెర

**- ఐదేళ్లు నేనే ముఖ్యమంత్రి అన్న సిద్ధరామయ్య**
**- మద్దతివ్వడం తప్ప మార్గం లేదన్న డీకే శివకుమార్**

**బెంగుళూరు** (ప్రశ్న న్యూస్) కర్ణాటక రాజకీయాల్లో గత కొద్ది రోజులుగా తీవ్ర చర్చనీయాంశంగా మారిన నాయకత్వ మార్పు అంశానికి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్వయంగా తెరదించారు. ఐదేళ్ల పూర్తి కాలం తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని ఆయన బుధవారం స్పష్టంగా ప్రకటించారు. దీంతో రాష్ట్రంలో ముఖ్యమంత్రి మార్పు ఖాయమంటూ సాగుతున్న ప్రచారానికి ఫుల్‌స్టాప్ పడినట్లయింది. బుధవారం మీడియాతో మాట్లాడిన సిద్ధరామయ్య, ముఖ్యమంత్రి మార్పు గురించి వస్తున్న వార్తలపై స్పందించారు. "ఐదేళ్ల పాటు నేనే ముఖ్యమంత్రిగా ఉంటాను. ఈ విషయంలో మీకెందుకు అనుమానాలు వస్తున్నాయి?" అని ఆయన ఎదురు ప్రశ్నించారు. ముఖ్యమంత్రిని మారుస్తారంటూ బీజేపీ, జేడీఎస్ వంటి ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. "వారు కాంగ్రెస్ అధిష్ఠానమా? మా పార్టీ అంతర్గత విషయాల గురించి మాట్లాడటానికి వాళ్లెవరు?" అని ఆయన కొట్టిపారేశారు.

### అదిష్ఠానం ఏది చెబితే అది చేయడమే నా కర్తవ్యం: డీకే శివకుమార్



ఈ పరిణామాలపై ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కూడా స్పందించారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు తన పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. "ఆయనకు అండగా నిలవడం తప్ప నాకు మరో దారి లేదు. నేను ఆయనకు మద్దతు ఇవ్వాలి. పార్టీ అధిష్ఠానం 2లో..

## అనర్హులని తేలితే ఇండ్లు రద్దు

**- ఇందిరమ్మ ఇండ్లపై బిగ్ అప్డేట్**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం చేపట్టిన సంగతి తెలిసిందే. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున మొత్తంగా తొలి దశలో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఐటీడీఏ) పరిధిలోని చెంచు గిరిజన కుటుంబాలకు అదనంగా 10 వేల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారు. పట్టణ 2లో..

# హార్టికల్చర్ హబ్‌గా కుప్పం

**- దేశంలోనే కుప్పాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని స్పష్టీకరణ - ఈ ఏడాదిలోనే కుప్పం చివరి ఆయకట్టుకు హంద్రీనీవా జలాలు**
**- స్వర్ణ కుప్పం ప్రాజెక్టు కింద రూ. 1292 కోట్లతో అభివృద్ధి పనుల ప్రారంభం - అభివృద్ధి ద్వారా వచ్చిన ఆదాయంతోనే సంక్షేమం అమలు చేస్తామన్న చంద్రబాబు**
**- విధ్వంసమైన రాష్ట్రాన్ని తిరిగి వికాసం వైపు నడిపిస్తున్నామని వెల్లడి**

కుప్పం (ప్రశ్న న్యూస్) సీబీఎన్ 14 కాదు.. సీబీఎన్ 95 వచ్చాడు. తప్పు చేస్తే తోక కట్ చేస్తా అంటూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వార్నింగ్ ఇచ్చారు. ఈ మేరకు చిత్తూరు జిల్లా కుప్పంలో మొత్తం రూ.1292.74 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఆ తర్వాత ప్రజావేదిక సభలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. వైసీపీ పాలనపై తీవ్రంగా మండిపడ్డ చంద్రబాబు హత్యా రాజకీయాలు, శవ రాజకీయాలు చేయనన్నారు. అభివృద్ధి 2లో..



## ఇంటర్న్‌షిప్ పేరుతో వెట్టి చాకిరి

**- వైద్య విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దంటూ ప్రభుత్వానికి జగన్ హెచ్చరిక**
**- విదేశీ వైద్య విద్యార్థులపై పోలీసులతో దాడులు చేయించడం దారుణమని ఆగ్రహం**
**- పర్మినెంట్ రిజిస్ట్రేషన్ నంబర్లు ఇవ్వకుండా వేధిస్తున్నారని ఆరోపణ**
**- ప్రైవేట్ కాలేజీలకు లబ్ధి చేకూర్చేందుకే ప్రభుత్వ కుట్ర అని వివరణ**

**అమరావతి (ప్రశ్న న్యూస్)** చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం విదేశాల్లో వైద్య విద్యను పూర్తిచేసిన విద్యార్థుల పట్ల దారుణంగా వ్యవహరిస్తోందని, వారిపై పోలీసులతో దాడులు చేయించడం దుర్మార్గమని వైసీపీ అధినేత వైఎస్ జగన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. బుధవారం సోషల్ మీడియా వేదికగా ఆయన స్పందిస్తూ, ప్రభుత్వ తీరును తప్పుబట్టారు. ఇది దౌర్భాగ్యపు ప్రభుత్వం కాదా అని ప్రశ్నిస్తూ, విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. 2లో..



## 40 శాతం బీసీ రిజర్వేషన్ల తర్వాతే స్థానిక ఎన్నికలు

**- ప్రభుత్వానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) స్థానిక సంస్థల ఎన్నికలను 40 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేశాకే నిర్వహించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖమ్మంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్ల హామీని నెరవేర్చకుండా ఎన్నికలకు వెళ్లవద్దని స్పష్టం చేశారు. ఈ రిజర్వేషన్ల సాధన కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు జులై 17న రాష్ట్రవ్యాప్త 'రైల్ రోకో'కు పిలుపునిచ్చినట్లు ఆమె వెల్లడించారు. ఉద్యమాలకు ఖిల్లా ఖమ్మం జిల్లా ప్రజలు, బీసీ సోదరులు ఈ రైల్ రోకోలో పెద్ద సంఖ్యలో పాల్గొని బీసీ రిజర్వేషన్ల ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని కవిత కోరారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని 2లో..

## ప్రమాదానికి రియాక్టర్ పేలుడు కారణం కాదు

**- మృతుల కుటుంబాలకు సిగాచీ రూ.1 కోటి పరిహారం**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచీ కెమికల్స్ లో జరిగిన ప్రమాదంపై కంపెనీ ఎట్టకేలకు స్పందించింది. ఇటీవల తమ కంపెనీలో జరిగిన పేలుడు ప్రమాదంలో 40 మంది మృతి చెందారని సిగాచి ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రమాదంలో మరో 33 మంది గాయపడి ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారని సిగాచీ యాజమాన్యం తెలిపింది. సిగాచీ ఇండస్ట్రీస్ తరఫున 2లో..

# ఏపీలో లక్ష ఫామ్ పాండ్స్ నిర్మాణం పూర్తి

**- రైతుల సహకారంతోనే ఇది సాధ్యమయిందని ప్రశంస**

**అమరావతి (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఫామ్ పాండ్స్ (వ్యవసాయ కుంటలు) నిర్మాణం పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తెచ్చినట్టు వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా తెలిపారు. ఈ వ్యవసాయ కుంటలు కరవు పరిస్థితుల్లో కూడా రైతులకు ఆసరాగా నిలుస్తాయని పవన్ పేర్కొన్నారు. వీటి నిర్మాణం ద్వారా నిస్సారమైన భూములకు సైతం జీవం పోయవచ్చని, భూగర్భ జలాల మట్టం పెరగడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. ఈ ఫామ్ పాండ్స్ వల్ల ఇప్పటివరకు సుమారు 1 టీఎంసీ నీటిని నిల్వ చేసే సామర్థ్యం పెరిగిందని, అదే సమయంలో 2లో..



## ఐఏఎస్ అర్వింద్ కుమార్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు

**- అరెస్టుల దిశగా చర్యలు.?**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌కు అవినీతి నిరోధక శాఖ మరోసారి నోటీసులు జారీ చేసింది. గురువారం ఉదయం విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఫార్ములా ఈ రేసు కేసులో విదేశీ సంస్థకు అరవింద్ కుమారే నిధులు బదిలీ చేశారు. ఎలాంటి 2లో..



## నేరాలు చేస్తే అమెరికా పౌరులైనా వదలం దేశం దాటిస్తాం

రాజ్యాంగ విరుద్ధమయ్యే అవకాశం ఉందని న్యాయ నిపుణులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఫ్లోరిడా ఎవర్గ్లేడ్స్‌లోని వలసదారుల నిర్బంధ కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా ట్రంప్ విలేకరులతో మాట్లాడారు. అమెరికా పౌరసత్వం పొందిన కొందరు తీవ్రమైన నేరాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. "వారు మన దేశానికి కొత్త కాదు, చాలా కాలంగా ఇక్కడే ఉంటున్నారు. వారిలో చాలామంది ఇక్కడే పుట్టారు. నిజం చెప్పాలంటే, వాళ్లను కూడా ఇక్కడి నుంచి తరిమికొట్టాలని నేను భావిస్తున్నాను. బహుశా ఇదే మా తదుపరి పని కావచ్చు" అని ఏబీసీ న్యూస్ కథనం ప్రకారం ట్రంప్ వ్యాఖ్యానించారు.అయితే, తన ప్రతిపాదనకు చట్టపరమైన వెసులుబాటు ఉందో లేదో తనకు కచ్చితంగా తెలియదని ట్రంప్ అంగీకరించడం గమనార్హం. "చట్టపరంగా మాకు ఆ హక్కు ఉందో లేదో తెలుసుకోవాలి. ఒకవేళ ఆ అధికారం ఉంటే మాత్రం, ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా ఆ పని చేస్తాను. ప్రస్తుతం దానిపైనే మేం దృష్టి సారించాం" అని ఆయన స్పష్టం చేశారు. ట్రంప్ వ్యాఖ్యలకు కొన్ని వారాల ముందే, ఆయన నియమించిన సహాయ అటార్నీ జనరల్ బ్రెట్ షుమేట్ ఒక మెమో జారీ చేశారు. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా ఉన్న కేసుల్లో పౌరసత్వం రద్దు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన యూఎస్ అటార్నీలను ప్రోత్సహించారు. ముఖ్యంగా వేధింపులు, యుద్ధ నేరాలు, మానవ అక్రమ రవాణా, మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడిన వారిని లక్ష్యంగా చేసుకోవాలని ఆ మెమోలో పేర్కొన్నారు.మరోవైపు, నేరాలకు పాల్పడ్డారనే కారణంతో, అమెరికా గడ్డపై సహజంగా జన్మించిన లేదా సహజ పౌరసత్వం పొందిన వారిని దేశం నుంచి బహిష్కరించడం రాజ్యాంగంలోని ఎనిమిదో సవరణను ఉల్లంఘించడమే అవుతుందని న్యాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు. క్రూరమైన, అసాధారణ శిక్షలను ఈ సవరణ నిషేధిస్తుందని వారు గుర్తు చేస్తున్నారు. వర్జీనియా యూనివర్సిటీకి చెందిన న్యాయశాస్త్ర ప్రొఫెసర్ అమండా ఫ్రాస్ట్ మాట్లాడుతూ, "పౌరసత్వం పొందే ప్రక్రియలో మోసానికి పాల్పడటం లేదా దేశద్రోహం వంటి నిర్దిష్ట సందర్భాల్లో మాత్రమే సహజ పౌరుల హోదాను రద్దు చేయగలరు. అంతేకానీ, సంబంధం లేని నేరాలను కారణంగా చూపి ఒకరి పౌరసత్వాన్ని రద్దు చేసి, వారిని దేశం నుంచి బహిష్కరించడం కుదరదు" అని ఏబీసీ న్యూస్‌కు వివరించారు. ట్రంప్ సందర్శించిన ఈ నిర్బంధ కేంద్రాన్ని, కఠిన వలస విధానాల కారణంగా విమర్శకులు 'అలిగేటర్ అల్కాట్రాజ్' అని పిలుస్తుండగా, ట్రంప్ మాత్రం ఆ వివాదాన్ని పట్టించుకోకుండా తన పర్యటనను పూర్తి చేశారు.

## బానిసత్వం కంటే జైల్లో ఉండటమే మేలు

ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన చట్ట సవరణలను తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ నిరంకుశ పాలకులపై దేశవ్యాప్తంగా పోరాటం చేయాలని తన పార్టీ కార్యకర్తలకు, మద్దతుదారులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ఓ సందేశాన్ని విడుదల చేశారు. పాకిస్థాన్ ప్రభుత్వం ఇటీవల చేసిన 26వ రాజ్యాంగ సవరణ ప్రజాస్వామ్య మూలాలను దెబ్బతీసిందని ఇమ్రాన్ ఖాన్ ఆరోపించారు. "ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు, చట్టబద్ధమైన పాలన, నైతిక విలువలు, మీడియా స్వేచ్ఛ అనేవి నాలుగు ముఖ్యమైన స్తంభాలు. కానీ తాజా సవరణ వీటన్నింటినీ నాశనం చేసింది. ఈ నిరంకుశ పాలకులకు వ్యతిరేకంగా జులై 6వ తేదీ నుంచి దేశవ్యాప్తంగా పోరాడాలని పాకిస్థాన్ తెహ్రీక్-ఏ-ఇన్సాఫ్ (పీటీఐ) కార్యకర్తలకు, ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం తన సందేశాలు ప్రజలకు చేరకుండా అన్ని విధాలుగా అడ్డుకుంటోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌పై కూడా ఇమ్రాన్ ఖాన్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "ఒక నియంత అధికారంలోకి వస్తే ఓట్లతో పని ఉండదు. తన ఇష్టానుసారం ప్రయోగాలు చేస్తూ పాలన సాగిస్తాడు" అని పరోక్షంగా విమర్శించారు. దేశ న్యాయవ్యవస్థపైనా ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. న్యాయస్థానాల్లో 'ఎంపిక చేసిన' న్యాయమూర్తులే ఉన్నారని, స్వతంత్రంగా వ్యవహరించే వారికి శక్తి లేకుండా పోయిందని అన్నారు. దేశంలో భావ ప్రకటనా స్వేచ్ఛ కనుమరుగైందని, నిజాయతీగా పనిచేసే జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకుని వేధిస్తున్నారని ఆయన ఆరోపించారు.

## పాశమైలారం ఘటనపై నిపుణుల కమిటీ

చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీ నెల రోజుల్లో ప్రభుత్వానికి తన నివేదికను సమర్పించనుంది. సీఎస్ఐఆర్‌కు చెందిన ప్రముఖ శాస్త్రవేత్త బి. వెంకటేశ్వరరావు ఈ కమిటీకి అధ్యక్షుడిగా వ్యవహరించనున్నారు. కమిటీలో సభ్యులుగా చీఫ్ సైంటిస్ట్ టి. ప్రతాప్‌కుమార్, విశ్రాంత శాస్త్రవేత్త సూర్యనారాయణ, పుణెకి చెందిన భద్రతాధికారి సంతోష్ ఘుగేను నియమించారు. ఈ కమిటీకి అవసరమైన పూర్తి సహకారాన్ని ఫ్యాక్టరీల డైరెక్టరేట్ అందించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది.ప్రమాదానికి దారితీసిన కచ్చితమైన కారణాలను గుర్తించడం, సిగాచి పరిశ్రమ యాజమాన్యం భద్రతా నియమాలను, నిబంధనలను పాటించిందా లేదా అనే విషయాన్ని నిర్ధారించడం ఈ కమిటీ యొక్క ప్రధాన బాధ్యత. దీంతో పాటు భవిష్యత్తులో రసాయన పరిశ్రమల్లో ఇలాంటి దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన పటిష్ఠమైన చర్యలపై ప్రభుత్వానికి కీలక సూచనలు, సిఫార్సులు చేయాలని కమిటీని కోరింది. మరోవైపు రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ ప్రమాదం జరిగిన పరిశ్రమను సందర్శించారు. కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఘటనాస్థలంలో శిథిలాలను తొలగించే పనులను అధికారులు ప్రారంభించారు.

40 శాతం బీసీ రిజర్వేషన్ల తర్వాతే స్థానిక ఎన్నికలు

ఒప్పించాల్సిన బాధ్యత తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడు రామచందర్‌రావుపై ఉందని ఆమె అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నేతలు అనేక సభలలో బీసీ రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చారని ఆమె గుర్తుచేశారు. కవిత కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా విమర్శలు గుప్పించారు. వైరా నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆమె ఆరోపించారు. ప్రజలకిచ్చిన హామీలపై దృష్టి పెట్టాలని, బీఆర్ఎస్ నేతలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం సరికాదని కాంగ్రెస్ నేతలకు హితవు పలికారు. అలాగే, పోలవరం-బనకచర్ల నీటి సమస్యపై ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు నోరు మెదపాలని ఆమె డిమాండ్ చేశారు.

ఐఏఎస్ అర్వింద్ కుమార్‌కు
మరోసారి ఏసీబీ నోటీసులు

అనుమతులు లేకుండా డబ్బులు బదిలీ చేయడంతో ఆయన విచారణ ఎదుర్కొంటున్నారు. కేటీఆర్ నోటి మాట ద్వారా ఇచ్చిన ఆదేశాల మేరకు తాను డబ్బులు బదిలీ చేశానని చెబుతున్నారు. 2023లో హైదరాబాద్‌లో జరిగిన ఫార్ములా ఈ రేసు, 2024లో రెండో ఎడిషన్‌కు సంబంధించి ఆర్థిక అక్రమాల ఆరోపణలు ఉన్నాయి. ఈ రేసు నిర్వహణలో రూ.55 కోట్ల నిధులు లండన్‌కు చెందిన ఒక కంపెనీకి మళ్లించారని దీనికి సంబంధిత అధికారుల ఆమోదం లేకుండా జరిగిందని కేసులు నమోదయ్యాయి. ఈ అక్రమాల వల్ల హెచ్ఎండీఏకు అదనంగా మరో రూ.8.06 కోట్ల అదనపు పన్ను భారం పడిందని ప్రభుత్వం గుర్తించింది. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ (ఎంఏయూడీ) ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎం. దానా కిషోర్ ఫిర్యాదు ఆధారంగా ఏసీబీ డిసెంబర్ 18, 2024న ఎఫ్ఐఆర్ నమోదు చేసింది

. ఈ ఎఫ్ఐఆర్‌లో కేటీఆర్‌ను ప్రధాన ఆరోపితుడిగా (ఏ1), అరవింద్ కుమార్‌ను ఏ2గా, బీఎల్ఎన్ రెడ్డిని ఏ3గా పేర్కొన్నారు.అరవింద్ కుమార్ 2023లో ఎంఏయూడీ స్పెషల్ చీఫ్ సెక్రెటరీగా ఉన్నారు. ఆయన కేటీఆర్ ఆదేశాల మేరకు నిధులను బదిలీ చేశానని రాష్ట్ర ప్రభుత్వానికి తెలిపారు. జూన్ 25, 2025న అరవింద్ కుమార్‌కు ఏసీబీ నోటీసులు జారీ చేసింది, జూలై 1, 2025న విచారణకు హాజరు కావాలని కోరింది. అయితే, అరవింద్ కుమార్ జూన్ 30 వరకు సెలవులో ఉన్నారు. కుమార్తె గ్రాడ్యుయేషన్ కోసం యూరప్ వెళ్లారు. ఆయన తిరిగి రావడంతో నోటీసులు జారీ చేశారు. ఇంతకు ముందు జనవరి 8, 2025న అరవింద్ కుమార్ హైదరాబాద్‌లోని ఏసీబీ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. ఈ విచారణ సుమారు 5 గంటల పాటు జరిగింది, నిధుల బదిలీకి సంబంధించి విస్తృతంగా ప్రశ్నించారు. గ్రీన్‌కో స్పాన్సర్‌షిప్ నుండి ఎందుకు వైదొలిగారనే అంశంపై కూడా ప్రశ్నలు అడిగారు. జనవరి 7, 2025న అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి నివాసాల్లో ఏసీబీ సోదాలు నిర్వహించింది. ఏసీబీ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా ఈ కేసులో జోక్యం చేసుకుంది. విచారణ జరుపుతోంది. అరవింద్ కుమార్ తన వాదనలో, తాను కేటీఆర్ ఆదేశాల మేరకు నిధులను బదిలీ చేశానని, అందులో తన వ్యక్తిగత ప్రమేయం లేదని పేర్కొంటున్నారు. అరవింద్ కుమార్ స్టేట్‌మెంట్ ఆధారంగా తదుపరి విచారణలు జరగనున్నాయి. అరవింద్ కుమార్ విచారణ తర్వాత కేటీఆర్ ను మరోసారి విచారణకు పిలిచే అవకాశం ఉంది.

## ఏపీలో లక్ష ఫామ్ పాండ్స్ నిర్మాణం పూరి

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ శ్రామికులకు పని కల్పించినట్టు అయిందని ఆయన తెలిపారు.రైతుల సహకారంతోనే ఈ బృహత్కార్యం సాధ్యమైందని పవన్ అన్నారు. వ్యవసాయ కుంటల ఆవశ్యకతను గ్రహించి, తమ పొలాల్లో వాటిని తవ్వించుకోవడానికి ముందుకు వచ్చిన రైతులందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.

అదేవిధంగా, ఈ యజ్ఞంలో పాలుపంచుకున్న గ్రామీణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి మొదలుకొని క్షేత్రస్థాయి సహాయకుల వరకు సిబ్బందికి, ఉపాధి హామీ కూలీలకు ఆయన పేరుపేరునా అభినందనలు తెలియజేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం అందుతోందని పవన్ పేర్కొన్నారు. ఇందుకు గాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకి ధన్యవాదాలు తెలియజేశారు.

### ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ వైద్యులు

## సేవలు అందించాలి

రూపాయలకు పైగా మొత్తాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి విడుదల చేశామని అన్నారు. మహిళలు అధికంగా క్యాన్సర్ బారిన పడుతున్న నేపథ్యంలో- దీన్ని పరిష్కరించడానికి కొన్ని నిర్ణయాలు తీసుకున్నామని రేవంత్ రెడ్డి చెప్పారు. స్వయం సహాయక గ్రూపుల్లో ఉండే మహిళలందరికీ హెల్త్ ప్రొఫైల్ ను తయారు చేయనున్నామని అన్నారు. మారుమూల గ్రామాల్లో ఉండే మహిళలు సైతం ఈ యూనిక్ కార్డు ద్వారా కార్పొరేట్ వైద్యాన్ని పొందగలుగుతారని చెప్పారు. గతంలో ఆ మహిళ ఎలాంటి ట్రీట్మెంట్ తీసుకుంది?, ఫ్యామిలీ హెల్త్ హిస్టరీ ఏమిటీ?, ఇప్పుడు అందించాల్సిన వైద్యం ఎలాంటిది? అనేది తెలుసుకోవడం డాక్టర్లకు సులభతరమౌతుందని అన్నారు. హెల్త్ ప్రొఫైల్ కార్డుల వల్ల నాణ్యమైన వైద్యాన్ని తక్కువ ఖర్చుతో అందించవచ్చని చెప్పారు. చావడానికే ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్తున్నామనే అభిప్రాయాల నుంచి ప్రజలను దూరం చేయాలనేదే తమ ప్రభుత్వ ఉద్దేశమని రేవంత్ రెడ్డి అన్నారు.

విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తోన్నామని, విద్యకు రూ. 21,500 కోట్లు, వైద్యానికి 11,500 కోట్ల రూపాయల బడ్జెట్ ను కేటాయించామని వివరించారు సామాజిక బాధ్యతగా డాక్టర్లు సంవత్సరంలో ఒక్క నెల అయినా ప్రభుత్వ ఆసుపత్రుల్లో విధులు నిర్వర్తించాలని రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా వారికి విజ్ఞప్తి చేశారు. 11 నెలలు తమకు ఇష్టమైన చోట, ఇష్టమైన జీతాన్ని తీసుకోవచ్చని, మిగిలిన ఆ ఒక్క నెల మాత్రం రాష్ట్రంలో ఏదైనా ఒక ప్రభుత్వ ఆసుపత్రిని ఎంపిక చేసుకుని, అక్కడికి వెళ్లి పేదలకు వైద్యాన్ని అందించాలని కోరారు.

విదేశాల్లో నివసించే తెలంగాణకు చెందిన డాక్టర్లు.. ఇక్కడికి వచ్చినప్పుడు ఒక్క వారం రోజులైనా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి సేవలను అందించాలని రేవంత్ రెడ్డి సూచించార. దీనికి అవసరమైన ఏర్పాట్లు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచలను ఇవ్వొచ్చనీ చెప్పారు. వైద్యరంగంలో ఎంతో సేవలను అందిస్తూ వచ్చిన డాక్టర్ నాగేశ్వర్ రెడ్డికి కేంద్ర ప్రభుత్వం పద్మ విభూషణ్ అవార్డు ఇచ్చి సత్కరించిందని, ఆయనకు భారతరత్న పురస్కారాన్ని అందజేయాల్సిన అవసరం ఉందని రేవంత్ రెడ్డి చెప్పారు. డాక్టర్ నాగేశ్వర్ రెడ్డికి భారతరత్న పురస్కారం కోసం ఒక ముఖ్యమంత్రిగా, ప్రభుత్వం తరపు నుంచి అవసరమైన ప్రయత్నాలు చేస్తానని అన్నారు.

## కర్ణాటక ముఖ్యమంత్రి మార్పు ఊహాగానాలకు తెర

ఏది చెబితే అది చేయడమే నా కర్తవ్యం" అని శివకుమార్ పేర్కొన్నారు. ఇటీవల కొందరు కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలే ఈ నాయకత్వ మార్పు చర్చకు ఆజ్యం పోశాయి. కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ, మరో రెండు, మూడు నెలల్లో డీకే శివకుమార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని అన్నారు.

పార్టీ కోసం ఎవరు కష్టపడ్డారో అందరికీ తెలుసని, అధిష్ఠానం కూడా శివకుమార్ గురించే ఆలోచిస్తోందని వ్యాఖ్యానించారు. దీనికి తోడు, మరో మంత్రి కే.ఎన్. రాజన్న సైతం సెప్టెంబర్ తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు వస్తాయని చెప్పడంతో ఈ ఊహాగానాలు మరింత ఊపందుకున్నాయి.

## ఇంటర్న్‌షిప్ పేరుతో వెట్టి చాకిరి

### పీఆర్ నంబర్ల జారీలో ఎందుకింత జాప్యం?

విదేశాల్లో వైద్య విద్య పూర్తిచేసిన విద్యార్థులు, నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) మార్గదర్శకాల ప్రకారం ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేషన్ (ఎఫ్ఎంజీ) పరీక్షలో ఉత్తీర్ణులై, రాష్ట్రంలోనే ఇంటర్న్‌షిప్ కూడా పూర్తిచేశారని జగన్ గుర్తుచేశారు. అయినప్పటికీ, వారికి పర్మినెంట్ రిజిస్ట్రేషన్ (పీఆర్) నంబర్ ఇవ్వకుండా ప్రభుత్వం ఎందుకు వేధిస్తోందని నిలదీశారు. ఇది కేవలం ఒక లాంఛనమే అయినా, దాన్ని కూడా పూర్తిచేయకుండా వారిని ఇబ్బందులకు గురిచేయడం ప్రభుత్వ వివక్షకు నిదర్శనమని అన్నారు. ప్రభుత్వ తప్పులను ప్రశ్నించినందుకు విద్యార్థులపై దాడులు చేయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

### ప్రైవేట్ కాలేజీల కోసమే కుట్ర అని ఆరోపణ

గత ఏడాది కాలంగా ప్రభుత్వం ఈ విద్యార్థుల పట్ల వివక్ష చూపుతోందని జగన్ ఆరోపించారు. ఇంటర్న్‌షిప్ పేరుతో వారిచేత వెట్టిచాకిరి చేయించుకుంటూ, ప్రైవేటు మెడికల్ కాలేజీలకు లాభం చేకూర్చేందుకే ఉద్దేశపూర్వకంగా పీఆర్ నంబర్లు ఇవ్వడంలేదని విమర్శించారు. తల్లిదండ్రులు అప్పులు చేసి, ఆస్తులు అమ్మి పిల్లలను డాక్టర్లుగా చూడాలని విదేశాలకు పంపిస్తే, ప్రభుత్వం వారిని అంటరానివారిగా చూస్తూ కెరీర్‌ను నాశనం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది విద్యార్థులను నిరుత్సాహపరిచే కుట్రలో భాగమేనని ఆయన అభిప్రాయపడ్డారు.

### మెడికల్ కాలేజీల అంశంపైనా విమర్శలు

రాష్ట్ర విద్యార్థులు విదేశాలకు వెళ్లే అవసరం లేకుండా, తమ ప్రభుత్వం 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందని జగన్ తెలిపారు. వాటి ద్వారా 2,550 సీట్లు అందుబాటులోకి తెచ్చే ప్రక్రియను ప్రారంభించి, ఐదు కాలేజీలను కూడా మొదలుపెట్టామని గుర్తుచేశారు. మిగిలిన కాలేజీలు పూర్తిచేసే దశలో ఉండగా, అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం వాటిని పూర్తిగా అడ్డుకుందని ఆరోపించారు. దేశ చరిత్రలోనే... కేంద్ర ప్రభుత్వం కేటాయించిన సీట్లను వద్దని చెప్పిన ఏకైక ప్రభుత్వం టీడీపీ ప్రభుత్వమని, పులివెందుల మెడికల్ కాలేజీకి కేటాయించిన సీట్లను కూడా వద్దంటూ ఎన్ఎంసీకి లేఖ రాశారని విమర్శించారు. అవినీతి, స్కామ్‌ల కోసం ప్రభుత్వ కాలేజీలను ప్రైవేటీకరించే కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు.

### తక్షణమే సమస్యను పరిష్కరించాలని డిమాండ్

కష్టపడి చదివి వచ్చిన విద్యార్థులను అడిగినందుకు పోలీస్ స్టేషన్లలో పెట్టించడం దారుణమని జగన్ అన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులపై ప్రభుత్వానికి ఇంత పగ ఎందుకని ప్రశ్నించారు. ఇంటర్న్‌షిప్ పూర్తిచేసిన వారికి వెంటనే రిలీవింగ్ ఆర్డర్లు ఇచ్చి, ఎన్ఎంసీ నిబంధనల ప్రకారం పర్మినెంట్ రిజిస్ట్రేషన్ నంబర్లను తక్షణమే జారీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రమాదానికి రియాక్టర్ పేలుడు కారణం కాదు కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు.

### మృతుల కుటుంబాలకు పరిహారం..

తమ కంపెనీలో జరిగిన పేలుడులో మృతిచెందిన వారి ఒక్కో కుటుంబానికి 1 కోటి రూపాయలు చొప్పున పరిహారం ఇస్తామని సిగాచీ బుధవారం నాడు ప్రకటించింది. అన్ని రకాల క్లెయిమ్స్ చేసేందుకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. గాయపడిన వారికి వైద్య చికిత్సకు ఆర్థికసాయం అందిస్తామని హామీ ఇచ్చింది. 3 నెలల వరకు ప్లాంట్‌లో కార్యకలాపాలు సిగాచీ యాజమాన్యం స్పష్టం చేసింది. ఇటీవల జరిగిన ప్రమాదానికి సంబంధించి స్టాక్ మార్కెట్లకు వివేక్ కుమార్ లేఖ రాశారు. సిగాచీలో జరిగిన ప్రమాదానికి రియాక్టర్ పేలుడు కారణం కాదని తెలిపారు. ఈ ప్రమాదంలో ప్రభుత్వ విచారణ చేపట్టిందని, కారణాలపై అధికారిక నివేదిక కోసం ఎదురుచూస్తుట్లు తెలిపారు.

### సిగాచీ ప్రమాదంలో మృతుల సంఖ్యపై తేలని లెక్కలు..

పాశమైలారంలోని సిగాచీ ఇండస్ట్రీస్ లో సోమవారం జరిగిన ప్రమాదంలో 36 మంది చనిపోయారని అధికారులు తెలిపారు. అయితే హాస్పిటల్ లో అంతకంటే ఎక్కువ మృతదేహాలు ఉన్నాయని, తమ వారి డెడ్ బాడీస్ గుర్తించి అప్పగించాలంటూ బాధితుల బంధువులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. శవాలను సరిగ్గా చూడటం లేదని, మొత్తం ఎంత మంది చనిపోయారో, గాయపడ్డ వారు ఎందరో ఇంకా తేల్చడం లేదని బాధితుల కుటుంబసభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### సిగాచి ఇండస్ట్రీస్ షేర్లు బిఎస్ఇలో భారీగా పతనం

సోమవారం సిగాచీ ఇండస్ట్రీలో అగ్నిప్రమాదం జరిగింది. ఆ రోజు ఉదయం 58 రూపాయలు పైగా ఉన్న షేర్లు ఒక్కసారిగా ఇంట్రాడేలో 47.5 రూపాలయలకు పతనమయ్యాయి. జులై1న సైతం సిగాచీ షేర్ ధర మరో రెండు రూపాయలు తగ్గింది. జులైన బుధవారం నాడు ఇంట్రాడేలో మరో 6.5 శాతం షేర్ ధర పతనమైంది. వార్త రాసే సమయానికి రూ.42.90 పైసల వద్ద ట్రేడ్ అవుతోంది.పాశమైలారం సీగాచి పరిశ్రమ యజమాన్యానికి చెందిన ఒకరు పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రిలో గాయపడ్డ వారిని పరామర్శించడానికి వచ్చారు. అనంతరం చిదంబరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ సిగాచి పరిశ్రమ ముగ్గురు పార్టనర్ షిప్ లో నడుస్తుంది. 1.అమిత్ రాజ్ సిన్హా ఎండీ, సీఈఓ, 2.చిదంబరం వైస్ చైర్మన్, 3.రవీంద్ర ప్రసాద్ సిన్హా ఛైర్మన్ గా ఉన్నారు.

### గతంలో ఇలాంటి ప్రమాదం జరగలేదు.. వైస్ చైర్మన్ చిదంబరం నాథ్

'గత 35 సంవత్సరాలుగా కంపెనీ నడుపుతున్నాం. ఎప్పుడూ ఇలాంటి ప్రమాదం జరగలేదు. ఐదు సంవత్సరాల క్రితం కంపెనీని ఎలాంగో గౌడకు లీజుకు ఇచ్చాము. ప్రస్తుతం సిగాచీ కంపెనీ బాధ్యతలు అతనే చూస్తున్నాడు. ప్రమాదంలో ఎలాంగో గౌడ కూడా మృతి చెందారు. పూర్తివివరాలు మా వద్ద కూడా లేదు. ఎక్స్పర్ట్ పర్సన్స్ తో మాట్లాడి నిర్ణయం తుది తీసుకుంటాం. బాధితులకు న్యాయంగా భారీ పరిహారం చెల్లిస్తాం. అగ్ని ప్రమాదం కేసు విషయం మా కంపెనీ అడ్వకేట్ లు చూసుకుంటారు అని' చిదంబరం నాథ్ తెలిపారు.

## హార్టికల్చర్ హబ్‌గా కుప్పం

అనర్హులని తేలితే ఇండ్లు రదు ప్రాంతాలు, జీహెచ్ఎంసీ పరిధిలో జీం3 అపార్ట్‌మెంట్ల నిర్మాణంపై దృష్టి సారించారు. ఇప్పటికే 16 స్లమ్ ప్రాంతాలను గుర్తించి అక్కడి ప్రజల డిమాండ్ మేరకు అక్కడే నివాస సముదాయాలు నిర్మించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. అయితే చాలా ప్రాంతాల్లో అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఈ పథకంలో పారదర్శకతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, అనర్హులు అని తేలితే ఇందిరమ్మ ఇళ్లు రద్దు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని, ఇందులో ఇందిరమ్మ ఇళ్ల పథకం కూడా సమర్థవంతంగా ముందుకు వెళ్తోందని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ నేపథ్యంలో ఒక్కో ఇందిరమ్మ ఇంటికి ఉచితంగా 40 మెట్రిక్ టన్నుల ఇసుక అందేలా చూడాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.అలాగే, స్టీలు, ఇసుక, సిమెంట్ ధరలను నియంత్రించడానికి మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచనలు చేశారు. లబ్ధిదారుల ఎంపిక, ఇళ్ల మంజూరు, నిర్మాణ పనుల పర్యవేక్షణ బాధ్యత పూర్తిగా జిల్లా కలెక్టర్లదేనని ఆయన స్పష్టం చేశారు. అదే సమయంలో ఎవరైనా అనర్హులని తేలితే, ఇల్లు నిర్మాణం ఏ దశలో ఉన్నా కూడా రద్దు చేయాలని కఠిన ఆదేశాలు జారీ చేశారు. ఇందిరమ్మ ఇళ్లను అత్యంత పారదర్శకంగా మంజూరు చేస్తున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పునరుద్ఘాటించారు. ప్రతి సోమవారం నిర్మాణ పురోగతిని బట్టి నిధులు విడుదల చేస్తున్నామని ఇప్పటివరకు రూ. 98.64 కోట్లు విడుదల చేసినట్లు చెప్పారు. కాగా, ఈ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక సహాయం అందిస్తున్నారు. రూ. 5 లక్షల ఆర్థిక సహాయం నాలుగు దశల్లో నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. పునాది పూర్తయిన తర్వాత రూ. 1 లక్ష, గోడలు పూర్తయ్యాక రూ. 1.25 లక్షలు, స్లాబ్ దశలో రూ. 1.75 లక్షలు, మిగిలిన పనులు పూర్తయిన తర్వాత రూ. 1 లక్ష అందిస్తారు.ఒక యజ్ఞం లాంటిదని రాక్షసుల్లా దానిని అడ్డుకుంటే ఒప్పేది లేదు అంటూ స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో నకిలీ మద్యం, అసభ్య ప్రవర్తన, మహిళలపై దాడులు జరిగాయని ఆరోపించారు. అంతే కాకుండా వైసీపీ పాలనలో భూముల రికార్డులు మొత్తం మార్చేశారని, పాత భూములను వైసీపీ నేతలు హస్తగతం చేసేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. ఇప్పుడు రాష్ట్రంలో పూర్తిస్థాయి భూ సర్వే చేస్తున్నామని, ప్రజల భూములకు పూర్తి రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల ఆస్తులను సమర్థవంతంగా కాపాడతామని స్పష్టం చేశారు.

### రైతులకు ఉచితంగా సౌర విద్యుత్..

ప్రతి ఇంటికి సౌర విద్యుత్ ఏర్పాటు చేస్తూ, భవిష్యత్తులో విద్యుత్ బిల్లులు చెల్లించే అవసరం లేకుండా చర్యలు తీసుకుంటామని సీఎం తెలిపారు. పీఎం సూర్యఘర్ పథకం కింద బీసీలకు రూ.98 వేల రాయితీతో మూడు కిలోవాట్ల విద్యుత్ ఉత్పత్తి యూనిట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.

### హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి

కుప్పం నియోజకవర్గాన్ని రాయలసీమ హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఐదు కోట్ల లీటర్ల పాల ఉత్పత్తి సామర్థ్యంతో వ్యవసాయ మార్కెట్‌ను బలోపేతం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇదే సమయంలో హంద్రీనీవా ద్వారా చివరి ఆయకట్టుకు నీళ్లు అందించేందుకు రూ.3829 కోట్లతో మౌలిక సదుపాయాలను అందిస్తామన్నారు. కుప్పానికి విమానాశ్రయం నిర్మాణం జరగనుందని, అలాగే కుప్పం-హొసూరు మధ్య సమాంతరంగా మరో రహదారి నిర్మిస్తామని చెప్పారు. పలమనేరు-కృష్ణగిరి మధ్య రూ.1000 కోట్లతో నాలుగు వరుసల రహదారి నిర్మిస్తామన్నారు. వ్యవసాయ భూములు ఇచ్చిన రైతులకు మెరుగైన ప్యాకేజీలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఇంటింటికీ తమ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధిని తెలియపరిచేలా.. "సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమం మొదలుపెట్టినట్లు వివరించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తామని చంద్రబాబు అన్నారు. అభివృద్ధి కోసం కులాలు, మతాలు, ప్రాంతాలు అన్నదానికంటే ప్రజల సంక్షేమమే ముఖ్యమన్నారు.

## మొదలైన ఆషాఢ మాసం సంబురాలు

సిద్దిపేట, ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని సిద్దిపేట పట్టణంలోని స్థానిక 24వ వార్డులోని మహిళా సమైక్య భవనంలో గోరింటాకు సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలతో కలసి సిద్ధిపేట మున్సిపల్ చైర్మన్ కడవేర్గు మంజుల రాజనర్సు వేడుకల్లో పాల్గొన్నారు. మహిళలంతా కలసి గోరింటాకు తయారు చేశారు. ఇంత చక్కటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు మున్సిపల్ చైర్పర్సన్ మంజుల రాజనర్సుకి అభినందనలు తెలియజేశారు.

### బయటపడ్డ కల్యాణి చాళుక్యుల

## కాలానికి చెందిన సతిశిల

గజ్వేల్, సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బెజుగామలో ఇటీవల జైన తీర్థంకరుల శిల్పాలు వెలుగుచూడగా, తాజాగా ఇదే గ్రామంలో అపూర్వ సతిశిలతో పాటు శూలరోహణ ఆత్మాహుతి, ఇతర వీరగల్లులను కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యులు గుర్తించారు. ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఔత్సాహిక చరిత్ర పరిశోధకుడు, కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యుడు కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ. ఈ సతిశిల కల్యాణి చాళుక్యుల కాలానికి చెందినదని తెలిపారు.

## సమయపాలన పాలన పాటించని అధికారులు..

నాగర్‌కర్నూల్, నాగర్‌కర్నూల్ తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం ఉదయం 11 గంటలు అవుతున్నా ఒక్క అధికారి కూడా హాజరుకాలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు సమయపాలన పాటించకుండా నిర్లక్ష్యం చూపుతున్నారని విమర్శించారు. ఖాళీ కుర్చీలు మాత్రమే కనిపించగా, అధికారుల కోసం ప్రజలు నిరీక్షిస్తూ వీడియోలు తీసి సోషల్ మీడియాలో షేర్ చేశారు.

## బిజినేపల్లిలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే పర్యటన

కొల్లాపూర్, బిజినేపల్లి మండలంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచికుళ్ల రాజేష్ రెడ్డి బుధవారం పర్యటించనున్నారు. మండలంలోని పాలెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉదయం 11:00 గంటలకు భూమిపూజ నిర్వహించి శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం నాగర్ కర్నూల్ మండలంలోని నాగనూల్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ చేస్తారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ ఉంటుందని అన్నారు.

## మట్టిలో ఇరుక్కున్న ఆర్టీసీ బస్సు

దేవరకద్ర, మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం అడ్డాకుల మండలం రాచాల గ్రామంలో ఓ ఆర్టీసీ బస్సు మట్టిలో ఇరుక్కుపోయిన ఘటన సాయంత్రం చోటుచేసుకుంది. నాగాయపల్లి నుండి రాచాల గ్రామంలోకి వెళ్లే మార్గంలో వర్షాల కారణంగా రోడ్డు తడిగా మారి మట్టిలో బస్సు టైర్లు ఇరుక్కొన్నాయి. బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అయితే డ్రైవర్ చాకచక్యంతో బస్సును అదుపులోకి తీసుకురావడంతో పెను ప్రమాదం తప్పింది.

## బస్సు కోసం మహిళల అందోళన

**వరంగల్** ఆరెపల్లిలో ఆర్టీసీ బస్సులు ఆపడం లేదని మహిళలు ఆందోళన చేపట్టారు. రోడ్డుపై బైటయించి ధర్నా చేసారు. ఈ మధ్య కార్పోరేషన్ అధికారులు బస్టాండ్ ను కూల్చివూసారు. అభివృద్ధి పనుల్లో భాగంగా కూల్చడంతో ఆర్టీసీ బస్సులు ఆపడం లేదు. దీంతో నిత్యం కాలేజీలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగాలు చేసుకునే మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం అని ఆవేదన వ్యక్తం చెందుతున్నారు. తక్షణమే బస్టాండ్ నిర్మాణం చేపట్టాలని మహిళలు డిమాండ్ చేసారు. ఆర్టీసీ బస్సులు ఆపాలని అన్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించకపోతే ఆందోళనలు తీవ్ర తరం చేస్తామని అన్నారు.

## తెలంగాణలో చంద్రబాబు కోవరట్లున్నారు

**జడ్చర్ల** ఏపీ సీఎం చంద్ర బాబు నాయుడు కు సంబంధించి తెలంగాణలో కవర్టులు ఉన్నారని అందుకు కారణంగానే బనకచర్ల ప్రాజెక్టు కొనసాగుతుందంటూ జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి హాట్ కామెంట్లు చేసారు. ఆ కోవర్టులకి ఇక్కడ అన్ని కాంట్రాక్టులు చెందుతున్నాయని మొదట ముఖ్యమంత్రి చంద్రబాబుకు సహా కారమందిస్తున్న తెలంగాణ కోవర్టకు అన్ని సేవలు నిలిపివేయాలని అన్నారు. కాంటాక్ట్ కు సంబంధించిన ప్రాజెక్టుల బిల్లులు రాకుండా చేస్తే కనుక బనకచర్ల ప్రాజెక్టును వాళ్లే పోయి ఆపివేస్తారని అన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా షెడ్లు

**- మున్సిపల్ అధికారుల తీరుపై ఆరోపణలు - మామూళ్ల మత్తులో యథేచ్ఛగా షెడ్ల నిర్మాణాలు**

**- డిసి స్పందించి కూల్చివేతలు చేయాలని స్థానికుల డిమాండ్**





**నాచారం (ప్రశ్న న్యూస్)** కాప్రా సర్కిల్ పరిధిలోని పలు కాలనీల్లో నిబంధనలకు విరుద్ధంగా భారీ షెడ్ల నిర్మాణాలు వెలుస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. రెసిడెన్షియల్ జోన్లలో సైతం ముడుపులు పుచ్చుకుంటున్నట్లు సమాచారం. పనులు ఆపగానే , అక్రమ నిర్మాణదారులు సిబ్బందిని ప్రసన్నం చేసుకుని తమ పనులు చక్కబెట్టుకుంటున్నారని, షెడ్ల నిర్మాణాలను



కమర్షియల్ షెడ్లు అక్రమంగా నిర్మిస్తున్నా, మున్సిపల్ అధికారులు ప్రేక్షక పాత్ర వహించడం అనేక అనుమానాలకు తావిస్తోంది. కొన్ని ప్రాంతాల్లో అనుమతులు ఒకదానికి తీసుకుని, నిర్మాణ పనులు మాత్రం వేరే విధంగా చేపడుతున్నారని తెలుస్తోంది. ఈ వ్యవహారంలో మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని స్థానికులు మండిపడుతున్నారు. ఎన్ఫోర్స్‌మెంట్ సిబ్బంది ముందుగా నిర్మాణ స్థలాలకు వెళ్లి హడావిడి చేసి, పనులను నిలిపివేస్తున్నారని, ఆ తర్వాత చైన్‌మెన్‌లతో ములాఖత్ చేసుకుని చూసీచూడనట్లు వదిలేస్తున్నారని స్థానికుల నుండి తీవ్ర ఆరోపణలున్నాయి. "షెడ్డుకో రేటు" వసూలు చేసుకుంటూ మున్సిపల్ ఆదాయానికి భారీ గండి కొడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు సీజ్ చేయాలని ఆదేశాలు జారీ చేసినా, కింది స్థాయి సిబ్బంది తాత్సారం చేస్తూ వదిలేస్తున్న సంఘటనలు ఉంటున్నాయనీ స్థానికులు విమర్శిస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణాల వల్ల కాలనీల్లో ట్రాఫిక్ సమస్యలు, పరిశుభ్రత లోపించడం వంటి ఇబ్బందులు తలెత్తుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, ఈ షెడ్ల నిర్మాణ వ్యవహారంలో పారదర్శకంగా తగిన చర్యలు చేపట్టాలని, అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టి, , బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. లేకపోతే, అక్రమ షెడ్ల బెడద మరింత పెరిగి, కాలనీల రూపురేఖలు మారిపోయే ప్రమాదం ఉందని పలువురు భావిస్తున్నారు. ఈ అక్రమ షెడ్ల నిర్మాణాలపై కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ స్పందించాలని డిసి బాధ్యతారహిత్యం తోనే కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు అక్రమ షెడ్లు జోరుగా సాగుతున్నాయని స్థానికులు విమర్శిస్తున్నారు.

# పుష్-అప్స్‌తో పర్‌ఫెక్ట్ ఫిట్‌నెస్

## - రోజూ ఎన్ని చేయాలో తెలుసా?



ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో ఫిట్‌నెస్‌పై చాలామంది దృష్టి సారిస్తున్నారు. అయితే, జిమ్‌కు వెళ్లి గంటల తరబడి కసరత్తులు చేయడానికి అందరికీ సమయం ఉండకపోవచ్చు. అలాంటి వారికోసం ఎలాంటి ఖర్చు, ప్రత్యేక పరికరాలు లేకుండా ఫిట్‌గా ఉండేందుకు పుష్-అప్స్ ఒక గొప్ప మార్గం. ఇంట్లో, ఆఫీసులో, ఎక్కడైనా సరే సులభంగా చేయగలిగే ఈ వ్యాయామంతో అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చు. అయితే, చాలామంది మదిలో మెదిలే ప్రశ్న ఒక్కటే ఆశించిన ఫలితాలు కనిపించాలంటే రోజుకు ఎన్ని పుష్-అప్స్ చేయాలి? నిజానికి, దీనికి నిర్దిష్టమైన సమాధానం అంటూ ఏదీ లేదు. ఫలితాలు అనేవి వ్యక్తిగత లక్ష్యాలు, శారీరక సామర్థ్యంపై ఆధారపడి ఉంటాయి. కొందరు దృఢమైన చేతుల కోసం ప్రయత్నిస్తే, మరికొందరు విశాలమైన ఛాతీ, బలమైన కండరాల కోసం ఆశిస్తారు. మీ లక్ష్యం ఏదైనప్పటికీ, క్రమం తప్పకుండా సరైన పద్ధతిలో పుష్-అప్స్ చేస్తే కచ్చితంగా ప్రయోజనం ఉంటుంది.

### ఎన్ని పుష్-అప్స్‌తో ప్రారంభించాలి.?

మీరు వ్యాయామానికి కొత్త అయితే, తొందరపడాల్సిన అవసరం లేదు. రోజుకు 10 నుంచి 20 పుష్-అప్స్‌తో ప్రారంభించడం మంచిది. ఒకేసారి అన్ని చేయలేకపోతే, వాటిని చిన్న చిన్న సెట్లుగా విభజించుకోవచ్చు. ఈ సంఖ్య సులభంగా అనిపించిన తర్వాత, క్రమంగా రోజుకు 50 నుంచి 100 వరకు పెంచుకోవాలి. అథ్లెట్లు, సైనిక శిక్షణలో ఉన్నవారు రోజుకు 200 అంతకంటే ఎక్కువ కూడా చేస్తారు. అయితే, ఇక్కడ గుర్తుంచుకోవాల్సిన ముఖ్య విషయం ఒకటుంది. ఎక్కువ సంఖ్యలో చేయడం కన్నా, సరైన పద్ధతిలో చేయడం చాలా ముఖ్యం. తప్పుడు భంగిమలో చేసే పుష్-అప్‌ల వల్ల కండరాలకు బలం చేకూరకపోగా, గాయాలయ్యే ప్రమాదం ఉంది. కాబట్టి, నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలి తప్ప, సంఖ్యకు కాదు.

### ఫలితాలు ఎప్పటి నుంచి కనిపిస్తాయి.?

రోజూ పుష్-అప్స్ చేయడం మొదలుపెట్టిన వారం రోజుల్లోనే మీ ఛాతీ, భుజాలు, చేతుల్లో కొద్దిగా నొప్పిగా అనిపించవచ్చు. ఇది మీ కండరాలు వ్యాయామానికి అలవాటు పడుతున్నాయనడానికి సంకేతం. సుమారు రెండు, మూడు వారాల తర్వాత మీ శరీర భంగిమ మెరుగుపడటంతో పాటు, చేతులు, ఛాతీ కండరాల్లో మార్పును గమనించవచ్చు. రోజువారీ పనులు కూడా సులభంగా అనిపిస్తాయి. నెల రోజులు పూర్తయ్యేసరికి, క్రమంగా సంఖ్యను పెంచుకుంటూ ఉంటే మీ ఎగువ శరీరంలో స్పష్టమైన మార్పు కనిపిస్తుంది.

### వేరియేషన్స్, విశ్రాంతి కూడా అవసరమే

ప్రతిరోజూ ఒకే రకమైన పుష్-అప్స్ చేస్తే కండరాలు దానికి అలవాటుపడిపోయి, ఆశించిన స్థాయిలో ఫలితాలు రాకపోవచ్చు. అందుకే అప్పుడప్పుడు కొన్ని మార్పులు చేస్తుండాలి. చేతులను దగ్గరగా లేదా దూరంగా పెట్టడం, కాళ్లను ఎత్తులో ఉంచి చేయడం వంటి విభిన్న రకాలు ప్రయత్నించాలి. ఇది వివిధ కండరాలపై ప్రభావం చూపి, మెరుగైన ఫలితాలను ఇస్తుంది. అలాగే, కండరాల పునరుద్ధరణకు, పెరుగుదలకు విశ్రాంతి చాలా అవసరం. ప్రతిరోజూ పుష్-అప్స్ చేసినా, కనీసం వారానికి ఒకరోజు పూర్తి విశ్రాంతి ఇవ్వడం మంచిది. వ్యాయామం చేసేటప్పుడు కాదు, విశ్రాంతి తీసుకునే సమయంలోనే కండరాలు బలపడతాయని నిపుణులు చెబుతున్నారు.

### ఆహారం పాత్ర కీలకం

పుష్-అప్స్ కండరాలను నిర్మించడంలో సహాయపడతాయి. కానీ, మీ శరీరం కండలు తిరిగి ఆకర్షణీయంగా కనిపించాలంటే, శరీరంలోని కొవ్వు శాతాన్ని కూడా తగ్గించుకోవాలి. దీనికి కేవలం పుష్-అప్స్ సరిపోవు. సరైన పోషకాహారం, తగినంత నిద్ర, వాకింగ్ లేదా జాగింగ్ వంటి కార్డియో వ్యాయామాలు కూడా మీ దినచర్యలో భాగం చేసుకోవాలి. అప్పుడే మీరు నిర్మించుకున్న కండరాలు బయటకు స్పష్టంగా కనిపిస్తాయి. ముఖ్యంగా గుర్తుంచుకోవాల్సింది ఏమిటంటే, ఏదో ఒక నంబర్‌ను చేరుకోవడం లక్ష్యం కాదు. మిమ్మల్ని బలంగా మార్చే ఒక మంచి అలవాటును నిర్మించుకోవడమే అసలైన విజయం.
(NOTE: ఇంటర్నెట్‌లో సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు ప్రజాప్రశ్న పత్రిక బాధ్యత వహించదు)

## అంకోలి గ్రామంలో జన సురక్ష కార్యక్రమం



ఆదిలాబాద్, : ఆదిలాబాద్ రూరల్ మండలం అంకోలి గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో జన సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డి, బ్యాంకు మేనేజర్ వెంకటేశ్వర్ రావు, సిఎఫ్ఎల్ కౌన్సిలర్స్ కమలాకర్, సత్యనారాయణ, భూమన్న, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ లు హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అకౌంట్ కలిగి ఉండాలని, అకౌంట్ లేనివారు పి.ఎం.జె.డి.వై పథకంలో జీరో బ్యాలెన్స్ అకౌంట్ తీసుకోవాలని తెలిపారు.

## సమాచార వ్యవస్థను పటిష్టం చేయాలి

బోథ్, గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరుచుకోవాలని పోలీస్ సిబ్బందికి ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ఆదిలాబాద్‌లో నిర్వహించిన నెలవారి సమీక్షలు ఆయన మాట్లాడారు. జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న పంచాయతీ ఎన్నికలకు గ్రామస్థాయిలో సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకోవాలన్నారు. డయల్ 100పై ప్రజలు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలి

ఖానాపూర్, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని జన్నారం ఎంపీడీవో ఉమర్ షరీఫ్ సూచించారు. బుధవారం జన్నారంలోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలను ఆయనని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వండుతున్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పాఠశాల పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు కూడా శ్రద్ధగా చదువుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిసరాల శుభ్రత పాటించాలి

ముథోల్, వ్యక్తిగత పరిసరాల శుభ్రత పై ప్రతి ఒక్కరు దృష్టి పెట్టి ముందుకెళ్లాలని సోన్ పి హెచ్ సి వైద్య సిబ్బంది పేర్కొన్నారు. బుధవారం పాక్ పట్ల ఉన్నత పాఠశాలలో ప్రబలుతున్న అంటూ వ్యాధుల పట్ల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందు జాగ్రత్తలతోనే ఇలాంటి వ్యాధులనైనా నిర్మూలించవచ్చు అన్న విషయాన్ని గుర్తించాలన్నారు.

## సమ్మెలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

నిర్మల్, దేశవ్యాప్త సమ్మెలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సీఐటీయు నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సురేష్ కోరారు. బుధవారం దస్తూరాబాద్ మండల కేంద్రంలో సీఐటీయు, వ్యవసాయ కార్మిక సంఘం, అంగన్వాడీ టీచర్స్ యూనియన్, తదితర రంగాల కార్మికులతో సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా జూలై 9న దేశవ్యాప్త సమ్మె చేయనున్నామని, ఆ సమ్మెలో అందరూ పాల్గొనాలని బి. సురేష్ కోరారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ



జగిత్యాల, జగిత్యాల పట్టణంలోని 29, 30, 31, 3, 6, 8 వార్డుల్లో 80 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ బుధవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన, రాజ్ కుమార్, పంబల రాము, ఖాజిం అలీ, కొలగాని ప్రేమలత సత్యం, వరనాసి మల్లవ్వ తిరుమలయ్య, రంగు మహేష్, ఓరుగంటి ప్రభాకర్ రావు, మహేందర్ రావు, ఈశ్వర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల తరలింపుతో ఇబ్బందులు

చొప్పదండి, చొప్పదండి పట్టణంలో మొత్తం 14 అంగన్వాడీ కేంద్రాలు ఉండగా, ఇవన్నీ ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండేవి. అయితే ప్రతినెల అద్దె భారం వల్ల, 3 కేంద్రాలను భవిత కేంద్రానికి, 4 కేంద్రాలను సమీకృత హాస్టల్‌కి తరలించారు. ఒకే గదిలో మూడు నాలుగు కేంద్రాల నిర్వహణ వల్ల గర్భిణీలు, చిన్నారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. మిగతా 7 కేంద్రాలు పాఠశాలల్లో సర్దుబాటయ్యాయి.

## అనారోగ్యంతో మాజీ ఎంపీటీసీ మృతి

కోరుట్ల, సిరికొండ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, సీనియర్ నాయకుడు ఏనుగు గంగారెడ్డి బుధవారం ఉదయం పరమపదించారు. 2001 నుంచి 2006 వరకు ఎంపీటీసీగా సేవలందించారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న గ్రామస్తులు, మండల ప్రజలు దిగ్భ్రాంతికి గురై, శోకసంద్రంలో మునిగిపోయారు. ఆయన కుటుంబానికి పరామర్శలు తెలుపుతూ, పలువురు సంతాపం తెలిపారు.

## పలు వార్డుల్లో అభివృద్ధి చెందిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, పలు వార్డుల్లో 4కోట్ల నిధులతో సీసీ రోడ్డు, డ్రైనేజీల నిర్మాణానికి వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బుధవారం శ్రీకారం చుట్టారు. పలు వార్డుల అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు స్థానిక ప్రజలు మాజీ కౌన్సిలర్ ఉమా శ్రీనివాస్ లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 24వ వార్డులో రూ. 12లక్షల, 20 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. వాటిలోని సమస్యలు సైతం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.

## ఇజ్రాయిల్ నుండి మృతదేహం ఇండియాకు చేరిక

ధర్మపురి, జగిత్యాల పట్టణానికి చెందిన రేవెల్ల రవీందర్ (57) జూన్ 16న ఇజ్రాయిల్‌లో మృతి చెందగా మృతదేహం బుధవారం ఇండియాకు చేరుకుంది. శవపేటిక రవాణాకు హైదరాబాద్ ఏయిర్ పోర్టు నుంచి జగిత్యాల వరకు తెలంగాణ ప్రభుత్వం ఉచిత అంబులెన్స్ సౌకర్యం కల్పించింది. శంషాబాద్ విమానాశ్రయంలో రవీందర్ శవపేటిక తరలింపును జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పరిశీలించారు.

# మృతుల కుటుంబాలకు మనోహర్ రెడ్డి పరామర్శ..! ప్రగాఢ సంతాపం...!!



వేములవాడ, (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో ఇటీవల మృతి చెందిన సీనియర్ జర్నలిస్టు గుమ్మడి శ్రీనివాస్ మాతృమూర్తి గుమ్మడి అనసూర్యమ్మ, కల్లూరి రత్నమ్మ, ఏదుల పరమేశం కుటుంబాలను బుధవారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. వారి వెంట మాజీ కౌన్సిలర్ ముద్రకోల వెంకన్న, భాస్కర్ రావు, సుందర్ రెడ్డి, శ్రీనివాస్ రావు, గుడిసె దేవరాజు, శీలం విజయ్ యాదవ్, వెంకటేష్, పర్వేజ్, తిరుపతి, నాగరాజు ,శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# విద్యాలయాల్లో పిల్లలకు గుణాత్మక మైన బోధన అందించాలి..

**- దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల కోసం సైకిల్స్ ఏర్పాటు..**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష..**





**మంథని ( ప్రశ్న న్యూస్)** ఎలిగేడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుల్తాన్ పూర్ లో ప్రారంభించిన పలు అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించిన జిల్లా కలెక్టర్ విద్యాలయాల్లో పిల్లలకు గుణాత్మకమైన బోధన అందించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ ఎలిగేడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుల్తాన్ పూర్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుల్తాన్ పూర్ గ్రామం మాజీ సర్పంచ్ కీ.శే .తానిపర్తి కాంతారావు జ్ఞాపకార్థం వారి 6 కుమారులు పాఠశాలకు అందించిన దాదాపు 5 లక్షల రూపాయల విలువ గల ఎలెక్ట్రిక్ ఆటో ను, 19977-78 సంవత్సర 7వ తరగతి విద్యార్థులు అందించిన 2 లక్షల 16 వేల రూపాయల విలువ గల డైనింగ్ టేబుల్ సెట్ లను ప్రారంభించారు. సుల్తాన్ పూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా 9 లక్షల రూపాయలతో శిధిలావస్థలో ఉన్న డైనింగ్ హాల్ రిన్నోవేషన్ పనులు, 5 లక్షల రూపాయలతో చేపట్టిన అంతర్గత రోడ్డు, గేటు ఏర్పాటు పనులను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలోని విద్యార్థులకు అవసరమైన షూస్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు సైకిల్స్ అందించేందుకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలకు దాతలు అందించిన కిచెన్ షెడ్డు కు అవసరమైన 9 డైనింగ్ టేబుల్స్, 18 బెంచీలను కలెక్టర్ పంపిణీ చేశారు. విద్యాలయాల్లో విద్యార్థులకు సరైన బోధన అందించేందుకు పటిష్ట చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎలిగేడు తహసీల్దార్ యాకన్న, ఎంపిడిఓ భాస్కర్ రావు, మండల విద్యాశాఖ అధికారి పాఠశాల హెడ్మాస్టర్ నరేంద్ర చారి, సంతోష్ రెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పప్పు ధాన్యాల సాగుతో రైతులకు అధిక లాభం

**- చొప్పదండి ఎమ్మెల్యే : డాక్టర్ మేడిపల్లి సత్యం**

**- బోయినిపల్లిలో కంది విత్తనాల పంపిణీ**

**- పప్పు ధాన్యాల విస్తీర్ణం పెంపుకు చర్యలు**



**బోయినిపల్లి, (ప్రశ్న న్యూస్)** జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా పప్పు ధాన్యాల విస్తీర్ణం పెంచే దిశగా బోయినిపల్లి మండలంలో రైతులకు కంది విత్తనాలను పంపిణీ చేశారు. బుధవారం చిరు సంచుల్లో 4 కిలోల బరువుతో 23 విత్తన బ్యాగులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ప్రారంభించి,రైతులకు విత్తనాలను స్వయంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పప్పుధాన్యాల సాగు పెంచితే పోషకాహారం మెరుగవుతుందని, రైతులకు మంచి ఆదాయం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్, మండల ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు జోగినిపల్లి వెంకట రామారావు,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ముదిగంటి సురేందర్ రెడ్డి, వేసిరెడ్డి దుర్గా రెడ్డి, కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లాధ్యక్షులు కూస రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బి.మహేశ్వర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి కె. ప్రణీత, వ్యవసాయ విస్తరణాధికారులు రవళి, రజిత, లక్ష్మణ్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఫిర్యాదుతో పరిసరాలు శుభ్రం: ఏనుగుల తిరుపతి





**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీయే రూలింగ్ చేస్తుందని టి బిజెపి పదే పదే పలు సందర్భాల్లో రాష్ట్ర నాయకులు చెబుతున్నారు.ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఉన్న 119 నియోజకవర్గాల్లో పార్టీని బలోపేతం చేసేందుకు తెలంగాణ భాజపా భారీ కసరత్తు చేస్తోంది.గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సమావేశాలు నిర్వహిస్తు కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపుతున్నారు.అలాగే ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న టి బిజెపి అధ్యక్షుడు కూడా రానే వచ్చాడు.ముఖ్యంగా సంస్థాగత ఎన్నికల పై ప్రత్యేక దృష్టి సారించారు.ఈ సారి జిహెచ్ఎంసి పరిధిలో అత్యధిక మెజారిటీ స్థానాలు సొంతం చేసుకోవాలనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.ఈ నేపథ్యంలో కూకట్పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ పరిధిలో మౌలిక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.2020 ఎన్నికల్లో ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ నుంచి భాజపా అభ్యర్థి ఏనుగుల తిరుపతి రెండో స్థానానికి సరిపెట్టుకున్నారు.ఈసారి ఎన్నికలు త్రిముఖ పోటీ ఉండవచ్చును.కానీ బిజెపి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న భాజపా సీనియర్ నేత ఏనుగుల తిరుపతి బోయిన్ పల్లి డివిజన్ పరిధిలో ఉన్న ప్రతి గల్లీ గాలిస్తున్నారు. ఎక్కడ మౌళిక సమస్యలు ఉన్న మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ దృష్టికి తీసుకువెళ్తూ,ఎంపీ ఆదేశాలతో మున్సిపల్ అధికారులను పరుగులు పెట్టిస్తున్నారు స్థానిక నేత ఏనుగుల తిరుపతి .మొన్నీ మధ్య బోయిన్ పల్లి డివిజన్ ప్రాంతానికి చెందిన మానస సరోవర్ ఫేస్ టూ కి చెందిన అపార్ట్మెంట్ వాసులు స్థానికంగా నెలకొన్న మౌళిక సదుపాయాల కల్పన విషయంలో తిరుపతికి వినతిపత్రం అందజేశారు .యుద్ధప్రాతిపదికన ఎంపీ ఈటెల రాజేందర్ లేఖతో జిహెచ్ఎంసి ఉన్నత అధికారులను కలిసి సమస్యలను వివరించారు. జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ డిఎంసీ కమీషనర్ గంగాధర్ కి మానస సరోవర్సమస్యలు వీలైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఈ నేపథ్యంలో నిన్న బుధవారం డిఎంసీ గంగాధర్ నేతృత్వంలో రాంకీ నియోజకవర్గం ఇన్చార్జ్ శ్రీకాంత్ రెడ్డి, శానిటేషన్ డిఈ శ్రీనివాస్ మున్సిపల్ సిబ్బంది మానస సరోవర్ పరిసరాల్లో మూడు గంటల్లో సమస్యలు పరిష్కరించారు.ఈ నేపథ్యంలో భాజపా నేత ఏనుగుల తిరుపతి సహాయ సహకారంతో రెండు రోజుల్లో జిహెచ్ఎంసి అధికారులు భారీ వాహనాలతో పరిసరాలు శుభ్రం చేశారు.ఇంత పెద్ద మార్పు చోటుచేసుకోవడం చూసి ఆయనను అపార్ట్మెంట్ వాసులు తిరుపతికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.అలాగే సంబంధిత అధికారులకు కూడా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ గంగాధర్, శానిటేషన్ డిఈ శ్రీనివాస్, రాంకీ (గార్బేజ్) నియోజకవర్గం ఇన్చార్జ్ శ్రీకాంత్ రెడ్డి, డివిజన్ గార్బేజ్ ఇన్చార్జ్ అరుణ, డివిజన్ సూపర్వైజర్ రాజు, మానస సరోవర్ కమిటీ సభ్యులు మకరంద్, జెమిని, సారంగీ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

**50 మందికి రూ. 11.24 లక్షల మేరకు లబ్ధి**



**ఖమ్మం (ప్రశ్న న్యూస్)** ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్స పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు తన సిఫారసుతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్) చెక్కులను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం గట్టయ్య సెంటర్ లో గల క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తో కలిసి పంపిణీ చేశారు. ఖమ్మం, పాలేరు, మధిర, వైరా, సత్తుపల్లి నియోజకవర్గాలకు సంబంధించి మొత్తం 50 మందికి రూ.11.24 లక్షల మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా ఎంపీ రఘురాంరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి భరోసానిస్తూ.. వేగంగా చెక్కులు మంజూరు చేస్తోందని చెప్పారు. అర్హులందరికీ లబ్ధి చేకూరేలా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అన్నారు. ఇప్పటివరకు తన సిఫారసుతో అర్హులైన 1100మంది పేదలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు, పదుల సంఖ్యలో ఎల్ఓసీ పత్రాలు మంజూరైనట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో.. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో దొడ్డి కొమురయ్య కురుమ 78 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**కురుమ యువ చైతన్య సమితి రాష్ట అధ్యక్షులు గొరిగె నర్సింహా కురుమ**



**నాచారం(ప్రశ్న న్యూస్)** జులై 4 న తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కురుమ 78 వ వర్ధంతి కార్యక్రమాన్ని తెలంగాణ లోని ప్రతి గ్రామంలో, మండల కేంద్రం లో, జిల్లా కేంద్రం లో నిర్వహించి నివాళులు అర్పించాలని కురుమ యువ చైతన్య సమితి రాష్ట అధ్యక్షులు గొరిగె నర్సింహా కురుమ (జీ ఎన్ కే)పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన విప్లవ వీరుడు దొడ్డి కొమరయ్య అని,తెలంగాణ సాయుధ రైతంగ పోరాటంలో భాగంగా కొందరి చేతిలో ఉన్న వేలాది ఎకరాల భూమిని వారి చేతిలో నుంచి విముక్తి కల్పించి పేదలకు పంచిన పోరాటయోధుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు.ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని అన్నారు. దొడ్డి కొమురయ్య వర్ధంతి రోజు ఘనంగా నివాళు అర్పించాలని కోరారు.

# జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ను సత్కరించినారు..

**సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**



మంథని ( ప్రశ్న న్యూస్) మంథనిలో మోడల్ గ్రంథాలయ భవన నిర్మాణం జరిగే వరకు గ్రంథాలయంలో తాత్కాలిక వసతులు కల్పించేందుకు ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పరిశీలనకు వచ్చిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ ను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ బుధవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అంతటి అన్నయ్య గౌడ్ గ్రంథాలయంలో షెడ్ నిర్మాణం, బోర్వెల్ ఏర్పాటు, టాయిలెట్లు నిర్మించేందుకు పరిశీలన జరిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, టీజీఈఆర్సీ మెంబర్ శశిభూషన్ కాచే, ఆర్టీఐ మెంబర్ మంథని సురేష్, ఏఎంసి మాజీ చైర్మన్ అజీమ్ ఖాన్, మండల కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ బూడిద శంకర్, యూత్ మండల అధ్యక్షుడు సాధుల శ్రీకాంత్, సోషల్ మీడియా జిల్లా ఇంచార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్, నాయకులు కుడుదుల వెంకన్న, డిగంబర్, మారుతి,తాటి బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పోతరవేని క్రాంతి రాజీనామా



మంథని( ప్రశ్న న్యూస్) భారతీయ జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, బిజెపి పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధి పదవికి, మంథని మండల ఇన్చార్జి పదవికి బుధవారం రాజీనామా చేసినట్లు మంథని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు, జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి కుమార్ తెలిపారు. ఈ మేరకు బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డికి రాజీనామా పత్రాన్ని సమర్పించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా క్రాంతికుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించిన తెలంగాణ ఉద్యమ కారుడు, పార్టీలకు అతీతంగా అందరి మన్నలను పొందిన ప్రజానాయకుడు మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ని భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా నియమించకపోవడం శోచనీయం అన్నారు. అన్ని వర్గాల కులాల మరియు కార్మిక సంఘాల మద్దతున్న రాజకీయ నాయకుడు ఈటెల రాజేందర్ అని వీరికి రాష్ట్ర అధ్యక్ష పదవి ఇస్తే తెలంగాణ లో పార్టీ మరింత బలోపేతం చెంది తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుంది అనే ఆశ ఉండేది.కానీ ప్రజల మనిషి అయిన ఈటెల రాజేందర్ కు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇవ్వక పోవడం తో మనస్తాపానికి గురైన నేను భారతీయ జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి,పార్టీ పదవులకు రాజీనామా చేస్తున్నానని అన్నారు.ఇన్ని రోజులు స్వంత తమ్ముడిలా చూసి నాకు బీజేపీ పార్టీలో ఎన్నో బాధ్యతలు ఇచ్చి గౌరవించిన పెద్దపల్లి మాజీ జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డికి,మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి కి, ఇన్ని రోజులు నాకు అన్ని విధాలుగా సహకరించిన బీజేపీ కార్యకర్తలకు నాయకులకు ధన్యవాదములు తెలుపుతున్నానని అన్నారు. త్వరలోనే నా భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని తెలిపారు.

# ప్రజలకు మౌళిక సదుపాయాలను కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే : ఆది శ్రీనివాస్**

**- వేములవాడ పట్టణ అభివృద్ధికి శంకుస్థాపన**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణంలోని 24, 25, 26, 27వ వార్డుల్లో సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లు తదితర అభివృద్ధి పనులకు బుధవారం ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కమీషనర్ అన్వేష్, మాజీ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది మాట్లాడుతూ ప్రజలకు మౌళిక వసతులు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. గత ప్రభుత్వ



హయాంలో ఆగిపోయిన అభివృద్ధి పనులను పూర్తిచేస్తున్నామన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల మంజూరు, సన్నం బియ్యం పథకం ప్రారంభం, రైతన్నలకు రుణమాఫీ, నేతన్నల కోసం యారన్ డిపో మంజూరు వంటి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్టు వివరించారు.చేనేతకు ప్రసిద్ధి గాంచిన వేములవాడ పట్టణానికి ప్రత్యేక క్లస్టర్ స్థాయిని కల్పించామని, నేతన్నలకు 90 శాతం సబ్సిడీతో యారన్ అందిస్తున్నామని చెప్పారు. రాజన్న ఆలయ అభివృద్ధితో పాటు,రోడ్ల విస్తరణ,మురుగు సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రజల సూచనలు, సలహాలు తీసుకుంటూ ప్రభుత్వం ముందుకు సాగుతుందని, రాబోయే రోజుల్లో రేవంత్ రెడ్డి సర్కార్ కు బలమైన మద్దతు అవసరమని ఆయన పిలుపునిచ్చారు.

## వారాహి అమ్మవారి పూజలో నాగభూషణం



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న కాకగూడలో హనుమాన్ దేవాలయంలో వారాహి అమ్మవారి ఏడవ రోజు నవరాత్రి పూజ కార్యక్రమాలో అమ్మవారిని శాకాంబరీ దేవిగా అలంకరించే సందర్భంలో అమ్మవారికి మూడోందల కేజిల రకరకాల కాయగూరలుతో అమ్మని అద్భుతంగా అలంకరించిన బ్రాహ్మణులు.ఆ అలంకరణలో అమ్మని చూసిన భక్తులు రెండు కాళ్ళు సరిపోవడం లేదని,సాక్షాత్తు తల్లి కళ్ల ముందు ప్రత్యక్షమైన్నట్లు కానొస్తుందని భక్తులు ఆనందంతో వారి ఆలోచన వ్యక్తం చేశారు.అసలు వారాహి అంటే ఏమిటి ? వారాహి దేవతకు పూజా ఎలా చేయాలి.అమ్మవారికి పూజా చేస్తే ఎలాంటి ఫలితం లభిస్తుంది.వారహి అంటే: భూదేవి.హిరణ్యక్షుడు భూదేవిని జలాలలో తీసుకువెళ్ళినప్పుడు శ్రీ మహా విష్ణువు వరాహ రూపంలో అవతరించారు.రాక్షుణ్ణి సంహరించి భూదేవిని రక్షించాడు.స్వామి మీద ప్రేమతో అమ్మవారు వారాహి రూపంలో అవతరించిందని, అందుకనే భూదేవి వరాహ స్వామిగా భక్తులకు దర్శనమిచ్చారు.అలాగే బారాహి అమ్మవారు అంటే ఎవరో కాదు శ్రీ మహాలక్ష్మి స్వరూపం.మరో విషయం ఏమిటంటే శ్రీ లక్ష్మి సహస్రనామాల స్తోత్రమ్ లో వారాహి ధరణి ద్రవ అనే పేరు కన్పిస్తుంది.హయగ్రీవ స్వామి అగస్త్యుడుకు చెప్పిన వారాహి పన్నెండు నామాలు అత్యంత శక్తివంతమైనవిగా పురాణాల్లో చెప్పబడింది.ఈ 12 నామాలను పదకొండు సార్లు పఠిస్తే అద్భుతమైన ఫలితాలను పొందవచ్చు అని ఘనపాటిలు తెలియజేశారు.అలాంటి మహెూన్నతమైన పూజా కార్యక్రమానికి "శ్రీ రామ క్యాటరింగ్ సర్వీస్" వారి ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని విజయవంతం చేశారు నాగభూషణం రెడ్డి.

## సుపరిపాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

# చెప్పినట్టు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తొలిఅడుగు

**శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్)** శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ప్రారంభించిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం శ్రీ కాళహస్తిలో తెలుగుదేశం ప్రభుత్వంలో అమలవుతున్న అభివృద్ధి సంకల్పం పై ముఖ్యమైన వివరాలు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తోటంబేడు మండలం చిన్నసింగమల గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు డోర్ టు డోర్ డి రెండు డి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజలకు మంచి పాలనను పారదర్శకతను నేరుగా చేర్చేందుకు ఈ కార్యక్రమం ఒక విశేషమైన ప్రయత్నంగా నిలిచింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.సుపరిపాలనను అందించడం కేవలం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలోనే సాధ్యం అని స్పష్టంగా తెలిపారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు విజనరీ నేతృత్వ%శీ% యువ ప్రతిభావంతుడైన ఐటి మంత్రి శ్రీ నారా లోకేష్ మార్గదర్శకత్వంలోనే ఇది సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమంలో భాగంగా రాష్ట్రం శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఒక సంవత్సరం కాలంలో జరిగిన అభివృద్ధి పనులను వివరించే పాంప్లెట్‌ను సీనియర్ టీడీపీ నాయకుల చేతుల మీదుగా విడుదల చేశారు. ఇప్పటికే 15 రోజుల క్రితం వైట్ పేపర్ ద్వారా



కూడా పూర్తి చేసిన వాగ్దానాలను ముఖ్యమైన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు.డోర్ టు డోర్ ప్రచారంలో సుధీర్ రెడ్డి, టీడీపీ కార్యకర్తలు గ్రామ ప్రజలకు గత ఏడాది కాలంలో రాష్ట్రం మరియు నియోజకవర్గంలో జరిగిన ప్రధాన అభివృద్ధి పనులు గురించి వివరించారు. అలాగే ప్రజల నుండి ఫిర్యాదులు స్వయంగా స్వీకరించి వాటి పరిష్కారం కోసం అధికారులను



ఆదేశించారు. మీడియాతో మాట్లాడుతూ సుధీర్ రెడ్డి ఇలా అన్నారు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు యువ నాయకుడు మరియు ఐటి మంత్రి నారా లోకేష్ మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాము ప్రజలకు మేము ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి అవసరాలను తీర్చేందుకు కృషి చేస్తాము.

## అన్నదానంలో ఆదర్శంగా "మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్"

### -1531 వ అన్నదానం-ఎమ్మెల్యే ఆది తనయుడు కార్తీక్ పుట్టినరోజు సందర్భంగా విశేష సేవాదానం



**వేములవాడ, (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణానికి చెందిన "మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్" ఆధ్వర్యంలో దాతల సహకారంతో గత 1531 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా బుధవారం లక్ష్మీ గణపతి కాంప్లెక్స్, రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు, అన్నార్థులకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని,బుధవారం అన్నదాతలుగా వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కుమారుడు కార్తీక్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానానికి విరాళంగా అందించిన తోట రాజు-దేవలక్ష్మి దంపతులు, శాశ్వత అన్నదాతలుగా జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు, ప్రతాప స్వప్న- సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్-జ్యోతి దంపతులు,గణాచారి మఠం శైలజ-సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్- రాజు దంపతులు,రామడుగు శ్రీలత,వారి కొడుకులు, కోడళ్లు: ప్రజ్ఞ-శరత్ చంద్ర దంపతులు, శిరీష-సాయిచంద్ర దంపతులు, శర్వాణి-రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని, ఒక్క పూటైనా పేదల అన్నదానానికి సహకారం అందించాలనుకునే దాతలు ట్రస్టు సభ్యులను గానీ, 92469 39388 నంబరులో గానీ సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. బుధవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, వొద్యాల వేణు, పాత సంతోష్, పొలాస రాజేందర్, తోట రాజు, సగ్గు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# కమిషనర్ సాబ్ స్పందించండి

### శిథిలావస్థలో వాటర్ ట్యాంకు
### భయాందోళనలో స్థానికులు
### వాటర్ ట్యాంకు మరమ్మతులు
### చేయాలని స్థానిక ప్రజల డిమాండ్



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** గుండ్లపోచంపల్లి గ్రామానికి గత కోన్నేళ్లుగా త్రాగు నీటిని అందించిన వాటర్ ట్యాంక్ శిథిలావస్థకు



చేరుకుంది. గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలోని 14వ వార్డులోని ప్రాథమిక పాఠశాల చేరువలో ఉన్న వాటర్ ట్యాంక్ ను నిర్మించి దాదాపు ఐదు దశాబ్దాలు కావొస్తుంది. ప్రస్తుతం వాటర్ ట్యాంక్ క్రింది భాగంలో పెచ్చులు ఊడిపోయి ఇనుప చువ్వలు తేలి ప్రమాదం పొంచి ఉంది. గత కొన్ని రోజులుగా వాటర్ ట్యాంక్ పైపెచ్చు ఉడి పడటంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ఎప్పుడు ఎవరిపై పెచ్చులు పడి ప్రమాదం జరుగుతుందోనని భయంగా ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 40 వేల లీటర్ల నీటి సామర్థ్యం కలిగిన ఈ వాటర్ ట్యాంక్ నిర్మించి దశాబ్దాలు గడుస్తుండటంతో శిథిలావస్థకు చేరిందన్నారు. గతంలో గుండ్లపోచంపల్లి గ్రామ పంచాయితీ పాలనలో మరమ్మతులు చేసిన అది శాశ్వత పరిష్కారం కాదన్నారు. వాటర్ ట్యాంక్ ప్రక్కన ఒకవైపు ప్రాథమిక పాఠశాల మరోవైపు నివాసగృహాలు ఉండటంతో ఎప్పుడు ప్రమాదం జరుగుతోందో తెలియకుండా ఉందన్నారు. వర్షాకాలం మొదలు అవ్వడంతో భారీగా వర్షాలు, ఈదురు గాలుల వల్ల ప్రమాదం జరిగే అవకాశాలు ఉంటుందని



కావున ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎలాంటి ప్రమాదాలు జరుగక ముందే శిథిలావస్థలో ఉన్న నీటి ట్యాంకు మరమ్మతులు చేపట్టి శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు పురపాలక సంఘం కమిషనర్ ను కోరుతున్నారు.

## 4న జరుగు బహిరంగ సభను

# విజయవంతం చేయాలి

### కాంగ్రెస్ నేత వేముల శ్రీనివాస్ రెడ్డి



**మేడ్చల్ ( ప్రశ్న న్యూస్)** ఈ నెల 4న ఎల్బీ స్టేడియంలో జరుగు కాంగ్రెస్ బహిరంగ సభ ను విజయవంతం చేయాలని మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి కోరారు. మేడ్చల్ లో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో వేముల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ లో భాగంగా అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హాజరవుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా బహిరంగ సభ విజయవతం చేసే విధంగా మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరుకావాలని కోరారు. కార్యకర్తల సమావేశంలో మేడ్చల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రమేష్ , అగ్రికల్చర్ డైరెక్టర్ రేకు రాజు, శివశంకర్ మాజీ కౌన్సిలర్ మల్లేష్ గౌడ్, మధుకర్ యాదవ్, దేవరాజ్ , పానుగంటి రవి, కే మహేష్,, సీనియర్ నాయకులు, బాల్ మల్లేష్, సంతోష్ ముదిరాజ్, సంతోష్ గౌడ్, రఘుపతి రెడ్డి, శ్రీరామ్ రెడ్డి, యాదయ్య, చంద్రయ్య, భూపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు రంజిత్ ముదిరాజ్, రాకేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## మంథని గ్రంధాలయంలో

# సిబ్బంది నియామకం ఎప్పుడో.?

- సిబ్బంది లేక వేళ వేళబోతున్న గ్రంధాలయం ..
- అందుబాటులోకి గ్రంధాలయాన్ని తరలించాలని చైర్మన్ కు పలువురు వినతి..
- మంథని గ్రంధాలయాన్ని సందర్శించిన జిల్లా గ్రంధాలయ చైర్మన్..



**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని గ్రంధాలయంలో సిబ్బంది నియామకం ఎప్పుడు నియమిస్తారో.? అని కొద్ది రోజులుగా ఖాళీగా పోస్టు లు ఉండడం దానికి తోడు సిబ్బంది లేక గ్రంధాలయం వేళ వేళ బొతుంది.బుధవారం మంథని గ్రంథాలయాన్ని పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ సందర్శించారు.మంథని గ్రంధాలయంలో నెలకొన్న సమస్యలను గురించి పాఠకులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్బంగా ప్రజా సంఘాల నాయకులు గ్రంధాలయ చైర్మన్ కు పలువురు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ... ప్రజా సంఘాల నాయకులు తమ పోరాట ఫలితంగానే చైర్మన్ గ్రంధాలయాన్ని సందర్శించినట్లు తెలిపారు.మూల గట్టున ఉన్న గ్రంధాలయాన్ని మంథని కాలేజ్ గ్రౌండ్ లోకి మార్చాలని గ్రంధాలయాన్ని మోడల్ గ్రంధాలయంగా నిర్మించాలని 500 మంది పాఠకులు చదువుకునే విధంగా నిర్మించాలని , ఖాళీగా ఉన్న అసిస్టెంట్ లైబ్రేరియన్ పోస్ట్ తోపాటు ఇతర పోస్టులను వెంటనే భర్తీ చేయాలని పోటీ పరీక్షకు సిద్ధమయ్యే విద్యార్థుల కొరకు అన్ని రకాల మెటీరియల్ ను మరియు పాఠ్యపుస్తకాలను అందుబాటులోకి తీసుకురావాలని అదేవిధంగా విజ్ఞాన కేంద్రంగా మంథని నియోజకవర్గ మారాలంటే ముందుగా గ్రంధాలయాలను అభివృద్ధి చేయాలని కోరారు. దీనిపై చైర్మన్ స్పందించి తక్షణ సమస్య పరిష్కరించి.... ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో మంథని నియోజకవర్గ కేంద్రంలో అతి త్వరలోనే అన్ని హంగులాలతో అందరికీ అందుబాటులో ఉండే విధంగా నూతన భవనం ఏర్పాటుకు కృషి చేస్తానని, ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేస్తామని ప్రజా సంఘాల నాయకులకు హామి ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్ , డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గోర్రెంకల సురేష్ , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బావు రవి , తదితరులు పాల్గొన్నారు.

## అగ్రహారం శ్రీ ఆంజనేయ స్వామి

# దేవాలయ హుండీ లెక్కింపు

### - రూ.3,87,817 ఆదాయం - ఆలయ ఈఓ : ఎన్. శ్రీనివాస్



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయములో బుధవారం నిర్వహించిన హుండీ లెక్కింపు ప్రక్రియలో మొత్తం రూ. 3,87,817 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ ఎన్. శ్రీనివాస్ వెల్లడించారు. ఈ లెక్కింపులో పర్యవేక్షణ నిమిత్తం ఆలయ ఈఓ శ్రీనివాస్ తోపాటుగా శ్రీనివాస్ (రికార్డ్ అసిస్టెంట్), ఫౌండర్, ధర్మకర్త మహేందర్, మాజీ ధర్మకర్త చేపూరి నాగరాజు, సత్యసాయి సేవా సమితి సభ్యులు, ఆలయ అర్చకులు,ఆలయ సిబ్బంది హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రైతు సంక్షేమం లో కాంగ్రెస్ పార్టీకి చెరగని గుర్తింపు

- రైతు సంక్షేమమే మా లక్ష్యం%!% లక్ష కోట్లు ఖర్చు చేసి చరిత్ర సృష్టించిన కాంగ్రెస్ ప్రభుత్వం
- చొప్పదండి ఎమ్మెల్యే : డాక్టర్ మేడిపల్లి సత్యం
- బోయినిపల్లి లో ఘనంగా రైతు భరోసా విజయోత్సవం







**బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతాంగానికి ఎంతో పెద్ద దన్నుగా నిలుస్తూ అనేక సంస్కరణాత్మక నిర్ణయాలు తీసుకుంటోందని చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కేంద్రంలో బుధవారం జరిగిన "రైతు భరోసా" విజయోత్సవ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివాజీ నగర్ హై స్కూల్ నుంచి మహిళలు సంప్రదాయ బోనాలతో ఊరేగింపుగా బయలుదేరి బోయినిపల్లి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లారు. అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించి, అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. మహిళలు, రైతులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ "తెలంగాణలో గతంలో ఎన్నడూ చూడనంత వేగంగా రైతులకు మద్దతు ఇస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని, కేవలం తొమ్మిది రోజుల వ్యవధిలోనే రూ.9,000 కోట్లు రైతు భరోసా నిధులు విడుదల చేయడం ఒక చరిత్ర. ఏడాది కానుండగానే లక్ష కోట్లు రైతు సంక్షేమం కోసం ఖర్చు పెట్టిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీదేనన్నారు.ఇది దేశంలోనే ఇప్పటివరకు ఎక్కడా జరగలేదు," అని వివరించారు. అలాగే 2004లో యూపీఏ ప్రభుత్వ హయాంలో దేశవ్యాప్తంగా రూ.72,000 కోట్ల రైతు రుణాలను మాఫీ చేసిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీదేనని గుర్తు చేశారు. "కాంగ్రెస్‌కు రైతన్నల సంక్షేమం ప్రధాన ధ్యేయం.రుణ మాఫీ, రైతు భరోసా,రైతు బీమా, ఉచిత విద్యుత్, పంటల బీమా, వ్యవసాయ పెట్టుబడులకు నేరుగా మద్దతు,ఎం.ఎస్.పి. (న్యాయమైన కనీస ధర) కల్పన... ఇవన్నీ ఒక్క కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే సమర్థంగా అమలు చేస్తోంది," అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సుస్థిరమైన వ్యవసాయ విధానాలను నిర్మించేందుకు కృషి చేస్తోందని, రైతులు ఫార్మింగ్ ఆధారంగా ఆర్థికంగా నిలదొక్కుకునేలా అన్ని చర్యలు తీసుకుంటోందని అన్నారు.రైతులకు అండగా ఉండే నాయకత్వం,సంకల్పం ఉన్న పార్టీ మాత్రమే దేశ భవిష్యత్తును మార్చగలదని, తెలంగాణ రైతన్నల ఆకాంక్షలు నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వమే ఒక మార్గదర్శక శక్తిగా మారుతుందని ఎమ్మెల్యే సత్యం అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు,మండల నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు, రైతు సంఘాల సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా మహిళలు నినాదాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.



## కోట్ల లెక్కలు మోస్తున్న
# వీరమల్లు ట్రైలర్

ఎల్లుండి హరిహర వీరమల్లు ట్రైలర్ రిలీజ్ కాబోతోంది. ఈసారి ఎలాంటి వాయిదా లేదు. జూలై 24 విడుదలలోనూ ఏ మార్పు ఉండదని, ఆ మేరకు డిస్ట్రిబ్యూటర్లకు పక్కా సమాచారం వెళ్లిపోయిందని ఫిలిం నగర్ టాక్. ఏపీ తెలంగాణలో ఎంపిక చేసిన థియేటర్లలో భారీ సెలబ్రేషన్స్ మధ్య ట్రైలర్ లాంచ్ సంబరంగా జరుపుకునేందుకు ఫ్యాన్స్ రెడీ అవుతున్నారు. ఈసారి కొత్త ఉత్సాహంతో జనసేన వర్గాలు కూడా తోడవుతున్నాయి. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సినిమా, అందులోనూ చాలా గ్యాప్ తర్వాత వస్తోంది కనక సెలబ్రేషన్స్ భారీ ఎత్తున ఉండబోతున్నాయి. పీఆర్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ట్రైలర్ మీద వందల కోట్ల లెక్కలు ముడిపడి ఉన్నాయి. ఇప్పటికే బజ్ తగ్గిపోయిన ఈ ప్యాన్ ఇండియా మూవీని ఒక్కసారిగా ఎలివేట్ చేయాల్సిన బాధ్యత ఈ వీడియో మీదే ఉంది.

యూనిట్ సభ్యులు, ఇతర దర్శక నిర్మాతలు ప్రైవేట్ గా చూసి అద్భుతమని పొగుడుతున్నారు. అయితే ఆ మాట జూలై 3 కామన్ ఆడియన్స్ నుంచి వస్తే అప్పుడు అసలైన జాతర మొదలువుతుంది. నిర్మాత ఏఎం రత్నం ఇప్పటికీ వందల కోట్లు మంచి నీళ్లలా ఖర్చు పెట్టారు. జూలై 24 టెర్రిఫిక్ ఓపెనింగ్ రావాలంటే మొదటి రోజే చూసి తీరాలనే కాంక్ష రగిలించేలా ట్రైలర్ కట్ ఉండాలి. ముఖ్యంగా విజువల్ ఎఫెక్ట్స్ విషయంలో బెస్ట్ అనిపించాలి. బిజినెస్ కు సంబంధించిన వివరాలు ఇంకా బయటికి రావడం లేదు. తెలుగు రాష్ట్రాల కొన్ని ఏరియాలకు థియేట్రికల్ హక్కులను ఇంకా విక్రయించలేదని, ట్రైలర్ రాగానే ఈ వ్యవహారాలు ఊపందుకుంటాయని, భారీ రేట్లు వస్తాయని మెగా వర్గాలు ఆశిస్తున్నాయి.

## చివరి శ్వాస వరకు
# సినిమాల్లోనే

### పుకార్లపై 'హిట్ 3' బ్యూటీ క్లారిటీ



'హిట్ 3' సినిమాలో పోలీస్ ఆఫీసర్ గా నటించిన కోమలి ప్రసాద్ తన సినీ కెరీర్ పై క్లారిటీ ఇచ్చింది. తను ఇక సినిమాలు మానేస్తున్నానని... సినీ ఇండస్ట్రీకి దూరమైతుందని ఈమధ్య టాక్ వినిపించింది. దీనిపై రెస్పాండ్ అయిన కోమలి ప్రసాద్.. అవన్నీ ఫేక్ న్యూస్ అని కొట్టిపారేశారు. కోమలీ ప్రసాద్ యాక్టర్ మాత్రమే కాదు... డాక్టర్ కూడా. చదువు పూర్తి కావడంతో యాక్టింగ్ వదిలేసి డాక్టర్ వృత్తిలోకి వెళుతున్నారంటూ సోషల్ మీడియాలో వార్తలు వచ్చాయి. వాటిని కొట్టిపడేశారు కోమలి. తన చివరి శ్వాస వరకు సినిమాల్లోనే కంటిన్యూ అవుతానన్నారు. ఎన్నో కష్టాలు పడి, శివుని ఆశీస్సులతో సినీ రంగంలో ఈ స్థాయికి చేరుకున్నానని, తన కెరీర్‌ను మధ్యలో వదిలే ప్రసక్తే లేదని ఆమె తేల్చి చెప్పారు. ప్రస్తుతం స్టోరీలు సెలక్ట్ చేసుకునే పనిలో బిజీగా ఉన్నానని.. త్వరలోనే తన న్యూ ప్రాజెక్ట్ లకు సంబంధించిన వివరాలను చెబుతానని పోస్ట్ చేశారు.

కోమలి ప్రసాద్ 'నా నీడ పోయింది' అంటూ ఆనంద్ రవి హీరోగా నటించడంతో పాటు స్వీయ దర్శక నిర్మాణంలో రూపొందించిన సినిమాలో నటించింది. అలాగే 'రౌడీ బాయ్స్', 'లూజర్', 'మోడ్రన్ లవ్ హైదరాబాద్', 'టచ్ మీ నాట్' వెబ్ సిరీస్‌లు కూడా చేసింది. త్వరలో రక్షిత్ అట్లూరికి జంటగా కోమలి నటించిన 'శశివదనే' రిలీజ్ కు రెడీ

## దుమారం రేపిన
# బాలీవుడ్ లెజెండ్ పోస్టు



బాలీవుడ్ లెజెండరీ నటుడు నసీరుద్దీన్ షా.. ఇప్పుడో పెద్ద వివాదంలో చిక్కుకున్నారు. ఆయన పెట్టిన సోషల్ మీడియా పోస్టు దుమారం రేపింది. నెటిజన్ల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో ఆ పోస్టును నసీరుద్దీన్ తొలగించాల్సిన పరిస్థితి వచ్చింది. ఇంతకీ ఏం జరిగిందంటే? ప్రముఖ పంజాబీ నటుడు, సింగర్ దిల్జిత్ దోసాంజ్ హీరోగా తెరకెక్కిన 'సర్దార్జీ-3' చిత్రంలో పాకిస్థానీ నటి హనియా ఆమిర్‌ను కథానాయికగా తీసున్నారు. ఇది గత ఏడాది జరిగిన విషయం. ఐతే కొన్ని నెలల కిందట పహల్గాం ఉగ్రదాడి తర్వాత జరిగిన పరిణామాలు తెలిసిందే. పాకిస్థాన్ నటులు నటించిన సినిమాలను మన వాళ్లు బాయ్‌కాట్ చేస్తున్నారు. అవి విడుదల కాకుండా అడ్డుకుంటున్నారు. ఈ క్రమంలోనే 'సర్దార్జీ-3' మీద వ్యతిరేకత వచ్చింది. ఐతే ఉద్రిక్త పరిస్థితులకు ముందు తీసుకున్న నిర్ణయాలపై ఇప్పుడేం చేయగలమని టీం అంటోంది. దిల్జీత్ అండ్ టీంకు మద్దతుగా కొందరు గళం విప్పుతున్నారు. నసీరుద్దీన్ షా సైతం ఇదే తరహాలో ఒక పోస్టు పెట్టారు. దర్శకుడు తీసుకున్న నిర్ణయానికి దిల్జీత్ మీద సోషల్ మీడియాలో జరుగుతున్న దాడిని ఆయన తప్పుబట్టారు. ఇదంతా ఒక జుమ్లా పార్టీ చేస్తున్న డర్టీ ట్రిక్స్ అంటూ ఆయన విరుచుకుపడ్డారు. వీళ్లు ఇండియా, పాకిస్థాన్ ప్రజల మధ్య వ్యక్తిగత సంబంధాలు ఉండొద్దని కోరుకుంటున్నారని.. కానీ తన పాకిస్థాన్ స్నేహితులను కలవకుండా, వారికి తన ప్రేమను పంచకుండా ఎవ్వరూ ఆపలేరని ఆయన వ్యాఖ్యానించారు.

# కండీషన్లకు బిగ్ బాస్ ఓకే



ప్రపంచవ్యాప్తంగా రియాలిటీ షోలలో కొత్త ట్రెండ్ సృష్టించిన బిగ్ బాస్ తెలుగులో తొమ్మిదో సీజన్ లో ఉండగా కన్నడలో పదకొండు సీజన్లు పూర్తి చేసుకుంది. అయితే పన్నెండో భాగం నుంచి తాను హోస్ట్ చేయనని ఈగ విలన్ కిచ్చ సుదీప్ ఆ మధ్య ప్రకటించడం ఫ్యాన్స్ లో కలకలం రేపింది. మీరే ఉండాలంటూ అభిమానులు సోషల్ మీడియాలో ట్రెండింగ్ చేశారు. దీంతో సుదీప్ మనసు మార్చుకుని బిగ్ బాస్ 12 పగ్గాలు తీసుకునేందుకు అంగీకరించారు. ఇంత భారీ షో నుంచి ఎందుకు తప్పుకున్నారనే కారణం అడిగితే ఇతర భాషల్లో బిగ్ బాస్ కు దక్కినంత ఆదరణ కన్నడలో లేకపోవడం వల్లే ఆసక్తి తగ్గిందని చెప్పుకొచ్చారు. ఈసారి గేమ్ లో సమూల మార్పులు తెచ్చేందుకు నిర్వాహకులు అంగీకరించడంతో బిగ్ బాస్ 12తో పాటు మరో నాలుగు సీజన్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చానని తాజాగా బెంగళూరులో నిర్వహించిన ప్రెస్ మీట్ లో ప్రకటించారు. నిజానికి తెలుగు కన్నా చాలా ముందుగానే కన్నడ బిగ్ బాస్ మొదలయ్యింది. కానీ మనతో పాటు హిందీ, తమిళం అంత పాపులారిటీ సంపాదించుకోలేదు. సెలబ్రిటీల ఎంపిక, పార్టిసిపెంట్స్ పెర్ఫార్మన్స్ లాంటి కారణాలు ఆదరణ తగ్గేలా చేశాయి. దీంతో ఇంత కష్టపడి యాంకరింగ్ చేస్తే ఫలితం లేదని భావించిన సుదీప్ డ్రాప్ అవ్వాలని చూశాడు. కానీ ఫ్యాన్స్ డిమాండ్ మేరకు వెనుకడుగు వేశాడు. మన దగ్గర ఇంత సమస్య లేదు. నాగార్జున హోస్టింగ్ లో రేటింగ్స్ బాగానే వస్తున్నాయి కానీ ఇంకాస్త మెరుగు పడాల్సిన అవసరం చాలా ఉంది. ఫైనల్ ఎపిసోడ్స్ తప్ప మిగిలిన రోజుల్లో టిఆర్పి అంతగా రావడం లేదు. ఈసారి సామాన్యులకు ఛాన్స్ ఇస్తోంది అందుకే.

## కన్నప్ప దూకుడుకి
# బ్రేక్ పడిందా



అనుమానపడినట్టే నిన్న సోమవారం పరీక్షలో కన్నప్ప తడబడ్డాడు. వీక్ డేస్ లో నెమ్మదించడం ప్రతి సినిమాకు సహజమే అయినా మంచు విష్ణుకి డ్రాప్ శాతం ఎక్కువ ఉందనేది బుకింగ్స్ లో తేటతెల్లమవుతోంది. బిసిలోనే కాదు ఏ సెంటర్స్ లోనూ వసూళ్లు తగ్గాయని ట్రేడ్ నుంచి వస్తున్న రిపోర్ట్. ఇప్పటిదాకా బుక్ మై షోలో అయిదు లక్షల టికెట్లు అమ్మిన కన్నప్ప ఇకపై దూకుడు కొనసాగించడం మీద అనుమానాలు లేకపోలేదు. ఏపీలో పలు కేంద్రాల్లో పది రోజులకు తీసుకున్న యాభై రూపాయల టికెట్ రేట్ పెంపు కలెక్షన్ల మీద ప్రభావం చూపిస్తోందని ఎగ్జిబిటర్స్ టాక్. త్వరగా సాధారణ స్థితికి తేవాల్సిందని అభిప్రాయపడుతున్నారు. ఇదిలా ఉండగా కన్నప్ప మళ్ళీ పికప్ కావాలంటే వీకెండ్ దాకా ఎదురు చూడాలి. అయితే ఇక్కడ కొన్ని చిక్కులున్నాయి. శుక్రవారం నితిన్ తమ్ముడు, సిద్దార్థ్ 3 బిహెచ్కె లు మంచి అంచనాలతో థియేటర్లలో అడుగు పెడుతున్నాయి. హాలీవుడ్ మూవీ జురాసిక్ వరల్డ్ రీ బర్త్ సైతం క్లాస్ ఆడియన్స్ ని లాగుతుంది. ఈ నేపథ్యంలో కన్నప్ప అనూహ్యంగా పుంజుకోవడం అనేది కొత్త రిలీజుల ఫలితాల మీద ఆధారపడి ఉంటుంది. ప్రభాస్ పాత్ర ఓపెనింగ్స్ తెచ్చినప్పటికీ లాంగ్ రన్ కు అవసరమైన యునానిమస్ టాక్ తెచ్చుకోవడంలో కన్నప్ప వర్కౌట్ చేయలేకపోయాడు. మిశ్రమ స్పందన వచ్చిన వైనం కళ్ళముందు కనిపిస్తోంది. ఒకవేళ ప్రమోషన్లు ఏమైనా ఫ్రెష్ గా ప్లాన్ చేస్తారేమో చూడాలి. పైరసీ తెచ్చిన ముప్పుని కూడా కొట్టిపారేయలేం. విష్ణు అధికారికంగా 30 వేల లింకులు తీయించామని చెప్పాడు. ఇంకా దొరకనివి ఇంకెన్ని వేలు ఉంటాయో చెప్పలేం. ఈ నేపథ్యంలో కన్నప్ప బ్రేక్ ఈవెన్ అవుతుందా అనేది పెద్ద ప్రశ్న. మంచు ఫ్యామిలీ ఓన్ రిలీజ్ కాబట్టి థియేటర్ బిజినెస్ ఎంత టార్గెట్ చేశారనేది బయటికి చెప్పడం లేదు. మైత్రి తదితర సంస్థలు అండదండలు అందించినప్పటికీ జనాన్ని పుష్ చేయాల్సింది కంటెంటే. మొన్నామధ్య సక్సెస్ టూర్ ప్లాన్ చేస్తామని శివబాలాజీ అన్నాడు. అది జరిగితే పరిస్థితి కొంత మెరుగు పడొచ్చు.



### 'డెకాయిట్' నుంచి శ్రుతి ఎందుకు తప్పుకుందంటే

టాలీవుడ్లో ఆచితూచి సినిమాలు చేసే నటుల్లో అడివి శేష్ ఒకరు. ఒకప్పుడు చిన్న స్థాయి నటుడిగా ఉన్న శేష్.. 'క్షణం' దగ్గర్నుంచి అద్భుతమైన సినిమాలు చేస్తూ స్టార్‌గా ఎదిగాడు. శేష్ సినిమా అంటే హిట్ గ్యారెంటీ అనే ధీమా ఇప్పుడు అందరిలోనూ ఉంది. అందుకే తనతో కలిసి పని చేయడానికి ఆర్టిస్టులు, టెక్నీషియన్లు కూడా అమితాసక్తి చూపుతుంటారు. అలాంటిది శేష్ సినిమా నుంచి శ్రుతి హాసన్ తప్పుకోవడం ఆశ్చర్యం కలిగించింది. వీరి కలయికలో 'డెకాయిల్' సినిమా మొదలై కొంత చిత్రీకరణ కూడా జరుపుకుంది. కానీ తర్వాత చూస్తే.. శ్రుతి స్థానంలోకి మృణాల్ ఠాకూర్ వచ్చింది.మరి శ్రుతి ఈ సినిమా నుంచి ఎందుకు తప్పుకుంది అన్నది సస్పెన్సే. తాజాగా శేష్ ఈ సస్పెన్సుకి తెరదించాడు. శ్రుతి హాసన్ 'కూలీ' సహా కొన్ని చిత్రాల్లో నటిస్తోందని.. ఆ సినిమాల షెడ్యూళ్లకు, తమ చిత్రానికి క్లాష్ రావడం వల్లే శ్రుతి తప్పుకోవాల్సి వచ్చిందని అతను తెలిపాడు. తమ సినిమా కొంచెం ఆలస్యం కావడంతో శ్రుతి డేట్లు సర్దుబాటు చేయలేని పరిస్థితి వచ్చిందని శేష్ తెలిపాడు. ఇదేమీ ఘర్షణతో తీసుకున్న నిర్ణయం కాదని.. సుహృద్భావ వాతావరణంలో, పరస్పర అంగీకారంతోనే శ్రుతి 'డెకాయిట్' నుంచి తప్పుకుందని శేష్ తెలిపాడు. ఇప్పటిదాకా 'డెకాయిట్' చిత్రీకరణ 60 శాతం పూర్తయినట్లు అతను వెల్లడించాడు. గూఢచారి, వైల్డ్ డాగ్ చిత్రాలకు సినిమాటోగ్రాఫర్‌గా పని చేసిన షనీల్ డియో 'డెకాయిట్'తో దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ఈ చిత్రం క్రిస్మస్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. శేష్ దీంతో పాటు 'గూఢచారి' సీక్వెల్ కూడా చేస్తున్న సంగతి తెలిసిందే.

## రామ్ చరణ్ మీద
# ఎందుకీ రాద్ధాంతం



సోషల్ మీడియాలో రామ్ చరణ్ మీద పెద్ద చర్చే జరుగుతోంది. ఎన్నడూ లేనిది నిర్మాత దిల్ రాజు సోదరుడు శిరీష్ ఒక ఇంటర్వ్యూ ఇవ్వడం, అందులో గేమ్ ఛేంజర్ డిజాస్టర్ తర్వాత హీరో, దర్శకుడు కనీసం ఒక ఫోన్ కూడా చేయలేదనే రీతిలో కామెంట్ చేయడం ఫ్యాన్స్ లో దుమారం రేపింది. ఒకపక్క తమ్ముడు రిలీజ్ ట్రైలర్ ఈవెంట్ లో దిల్ రాజు మాట్లాడుతూ గిల్ట్ పోగొట్టుకోవడం కోసమైనా చరణ్ తో ఒక హిట్ మూవీ ప్లాన్ చేస్తానని, త్వరలోనే ప్రకటన ఆశించవచ్చని చెప్పడం ఇంకా ఫ్రెష్ గా ఉండగానే ఇంకోవైపు శిరీష్ అన్న మాటలు రకరకాల అర్థాలకు దారి తీశాయి.

ఇది అవసరం లేని రాద్ధాంతానికి దారి చూపాయి.ఎవరు ఎలా అనాలిసిస్ చేసుకున్నా గేమ్ ఛేంజర్ జాప్యానికి, ప్రొడక్షన్ కాస్ట్ కి రామ్ చరణ్ బాధ్యుడు కాదనేది ఓపెన్ ఫాక్ట్. దర్శకుడు శంకర్ ఏడు గంటల ఫుటేజ్ తీసి, పాటల కోసమే వందల కోట్లు ఖర్చు పెట్టినప్పుడు దాన్ని కంట్రోల్ చేయాల్సింది ఖచ్చితంగా ప్రొడ్యూసరే. ఆ మాట దిల్ రాజే ఒప్పుకున్నారు. కండీషన్లు లేకపోవడంతో ఆ ప్యాన్ ఇండియా మూవీ మీద నియంత్రణ పోయిందని బాహాటంగా చెప్పారు. పైగా మూడేళ్ళ విలువైన టైంని ఒక ఫ్లాప్ డైరెక్టర్ కు చరణ్ ఇవ్వడమంటే కథను గుడ్డిగా నమ్మడమే. అది వర్కౌట్ అవుతుందనే నమ్మకంతోనే కదా దిల్ రాజు ఇంత రిస్క్ తీసుకుని ప్రొసీడ్ అయ్యింది. అలాంటప్పుడు నింద ఒకరికే రాదు.

ఇంత దారుణమైన రిజల్ట్ కు కారణమైన శంకర్ ఎక్కడో దూరంగా ఉంటే ఆరు నెలల తర్వాత కూడా గేమ్ ఛేంజర్ మీద ఇంకా టాపిక్ జరుగుతూ ఉండటం విచిత్రం. అయినా డిజాస్టర్లు ఇండస్ట్రీకి కొత్త కాదు. ఇంతకు మించినవి ఎన్నో దశాబ్దాలుగా చూస్తూనే ఉన్నాం. నష్టాలు తట్టుకోలేక పరిశ్రమ వదిలి వెళ్ళిపోయినవాళ్ళు, ఒక్క ఫ్లాపుతో జీవితం ఎందుకని భావించిన వాళ్ళు వందల్లో ఉంటారు.

# కొత్త సారథికి సవాళ్ల స్వాగతం

## - రాంచందర్ రావు నాయకత్వంలో కమలం వికసిస్తుందా?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** అధిష్టానం ఆశీస్సులతో రాంచందర్ రావు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ బీజేపీకి రాంచందర్ రావు ఐదో అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. అయితే, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆ పార్టీకి తొలి సారథిగా జి. కిషన్ రెడ్డి బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత రెండో వ్యక్తిగా కె. లక్ష్మణ్ బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ బీజేపీ మూడో అధ్యక్షుడిగా బండి సంజయ్, నాలుగో అధ్యక్షుడిగా మరోసారి జి. కిషన్ రెడ్డి బాధ్యతలు నిర్వర్తించారు. ఇక తాజాగా ఐదో వ్యక్తిగా రాంచందర్ రావు ఎన్నికయ్యారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి బీజేపీ పార్టీని ఒక్కో అధ్యక్షుడు తనదైన శైలిలో నడిపించారు. ఇక ఇప్పుడు రాంచందర్ రావు వంతు వచ్చింది. ఆయన అధ్యక్షుడిగా ఎన్నికైన తరుణంలో ఎలాంటి సవాళ్లను ఎదుర్కొని పార్టీని ముందుకు తీసుకెళ్లాల్సి ఉందో చూద్దాం.

### - పార్టీలో అంతర్గత విబేధాలను రూపుమాపడం

పార్టీ అధ్యక్షుడిగా రాంచందర్ రావు నియామకంపై పార్టీలో కొద్ది మంది సీనియర్లు వ్యతిరేకతతో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ విషయంలో ఏకంగా ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా చేయడం దాకా పరిస్థితి వెళ్లింది. కారణాలు ఏమైనా, పార్టీ అధ్యక్షుడిగా రాంచందర్ రావు ఎన్నికయ్యాక జరిగిన కార్యక్రమానికి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ హాజరు కాలేదు. అధ్యక్ష పదవి చేపట్టేందుకు ఆసక్తికనబరిచిన వారిలో ధర్మపురి అర్వింద్‌తోపాటు, రాజాసింగ్ కూడా ఉన్నారు. వీరితోపాటు పార్టీ సీనియర్ నేత, రాజ్యసభ ఎంపీ కె. లక్ష్మణ్‌బీ ఎంపీలు ఈటల రాజేందర్, రఘునందన్ రావుబీ బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డి. కె. అరుణబీ మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి అధ్యక్షపదవిని ఆశించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ పేరు కూడా పార్టీలో చర్చ జరిగింది. ఇలా సీనియర్ నేతలు చాలా మంది అధ్యక్ష పదవి కోసం ఆశించి భంగపడ్డారు. ఇప్పుడు ఆ పదవి తమకు వరించలేదని కొందరు అసంతృప్తితో ఉన్నారు. ఈ పరిస్థితుల్లో అందరినీ కలుపుకొనిపోవడం, అంతర్గత విబేధాలను రూపుమాపడం కొత్త అధ్యక్షుడు రాంచందర్ రావుకు కత్తిమీద సాము లాంటిదే. రాజా సింగ్ లాంటి వారి ఆగ్రహాన్ని చల్లార్చి, రాజీనామాను ఉపసంహరించుకోవడం కూడా సవాలే. లేనట్లయితే పార్టీ ఓ ఎమ్మెల్యేను కోల్పోవాల్సి వస్తుంది. పార్టీలో పాత నాయకులను, ఆయా పార్టీల్లోంచి చేరిన నేతల మధ్య సమన్వయం మరో సవాల్. పార్టీలో క్రమశిక్షణ నెలకొల్పి, నేతలను, కార్యకర్తలను ఒక తాటి మీదకు తేవడం నూతన అధ్యక్షుడి ముందున్న సమస్యలే. వీటన్నిటిని ఎలా సమన్వయం చేసుకుంటారు, సమస్యలను ఎలా పరిష్కరిస్తారన్నది ఇప్పుడు కమలం పార్టీలో నెలకొని ఉన్న ప్రశ్నలు.

### - పార్టీ బలోపేతానికి ప్రణాళికల రూపకల్పన, అమలు

బీజేపీ పార్టీకి రాష్ట్రంలో ప్రజాదరణ పెంచడం, పార్టీని బలంగా తయారు చేయడం కొత్త అధ్యక్షుడి ముందున్న మరో సవాల్. పార్టీకి అర్బన్ ఏరియాల్లో మంచి పట్టు ఉంది. దాన్ని గ్రామ స్థాయి వరకు తీసుకెళ్లే ప్రణాళికలు తయారు చేయడం, వాటిని అమలు చేయడం కొత్త అధ్యక్షుడి ముందున్న టాస్క్ అనే చెప్పాలి. మరి కొద్ది రోజుల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి, గ్రామాల్లో కమలం పార్టీ గట్టిగా పని చేస్తేనే తప్ప మంచి ఫలితాలు వచ్చే అవకాశం లేదు. వచ్చే ఎన్నికల్లో బీజేపీనే ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్న బీజేపీ నేతల ప్రకటనలు నిజరూపం దాల్చాలంటే క్షేత్రస్థాయిలో ఆ పార్టీ అధ్యక్షుడు, సీనియర్లు, జూనియర్లు, పార్టీ క్యాడర్ చెమటోడ్చాల్సిందే.

### - స్థానిక సంస్థల ఎన్నికల్లో కమలం జెండా ఎగురవేయడం

శాసన సభ, పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కిషన్ రెడ్డి నేతృత్వంలో బీజేపీ గతంలో కన్నా మంచి ఫలితాలు సాధించింది. పార్టీకి ఇప్పుడు 8 మంది ఎమ్మెల్యేలు (పార్టీకి రాజీనామా చేసిన రాజాసింగ్‌తో కలిపి), 8 మంది ఎంపీలు, 1 రాజ్యసభ సభ్యుడు, 2 ఎమ్మెల్సీలు ఉన్నారు. గతంలో ఇంత మంది ప్రజాప్రతినిధుల బలం బీజేపీకి లేదు. ఇప్పుడు రానున్న పంచాయతీ, మున్సిపాలిటీ, జెడ్పీ, ఎంపీటీసీ ఎన్నికల్లో కమలం పార్టీ తమ సత్తా చూపించాల్సి ఉంది. ఇంత మంది ప్రజాప్రతినిధులతో నూతన అధ్యక్షుడు రాంచందర్ రావు మంచి ఫలితాలు సాధించాలని బీజేపీ అధిష్టాన పెద్దలు సైతం టార్గెట్ పెట్టే అవకాశం ఉంది. అంతేకాకుండా జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగురవేయాలన్నది ఎన్నో ఏళ్ళ నుంచి బీజేపీ లక్ష్యంగా పెట్టుకుంది. గతంలో 46 డివిజన్లలో బీజేపీ గెలిచింది. ఇప్పుడు ఎక్కువ స్థానాల్లో గెలవాలన్నది ఆ పార్టీ లక్ష్యం. ఈ దిశగా పార్టీని నడిపించి, జీహెచ్ఎంసీలో ఎక్కువ మంది కార్పొరేటర్లను గెలిపించడం కొత్త అధ్యక్షుడికి సవాల్‌తో కూడుకున్న పనే.

### - ఉపఎన్నికలో గెలుపు నూతన నాయకత్వానికి పరీక్షే

జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి త్వరలోనే ఉపఎన్నిక జరిగే అవకాశం ఉంది. ఈ స్థానంలో సిట్టింగ్ స్థానం బీఆర్ఎస్‌ది. ఉపఎన్నికలో బీజేపీని గెలిపించడం అనేది కొత్త సారథికి అగ్ని పరీక్షనే. ఇప్పటి వరకు బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం తామేనని, వచ్చే శాసనసభ ఎన్నికల్లో అధికార పీఠం దక్కించుకుంటామని కమలం నేతలు ధీమా వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో ఈ ఉపఎన్నికలో గెలుపు కీలకం అనే చెప్పాలి. దీన్ని బట్టే బీజేపీ బలం ఎంత పెరిగింది, కాంగ్రెస్‌కు ప్రధాన ప్రత్యర్థిగా, బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీ కానుందా అన్న చర్చకు ఈ ఉపఎన్నిక ఫలితం తేల్చనుంది.

### - కాంగ్రెస్ పాలనపై పోరాట ప్రణాళికలు

ప్రతిపక్ష పార్టీగా ఉన్న బీజేపీ, అధికారంలో ఉన్న కాంగ్రెస్ పాలనపై కొత్త అధ్యక్షుడి సారథ్యంలో ఎలా పోరాడుతుందన్నది



కీలకంగానే చెప్పాలి. జాతీయ స్థాయిలోనూ, రాష్ట్రంలోనూ బీజేపీకి కాంగ్రెస్ పార్టీ ప్రత్యర్థి పార్టీనే. ప్రజలకు అనుకూలంగా, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఎలాంటి ప్రణాళికలతో ప్రజల్లోకి వెళ్తారన్నది కొత్త సారథికి ఛాలెంజ్ లాంటిదే. బీఆర్ఎస్ పార్టీని ఎలా నిలువరించి బీజేపీని ముందుకు తీసుకెళ్తారన్నది కూడా సవాల్‌తో కూడుకున్న పనే. ఈ విధంగా రెండు పార్టీలను వెనక్కు నెట్టి, బీజేపీని తెలంగాణలో నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతారా, ఎలాంటి ప్రణాళికలు తయారు చేస్తారన్నది వేచి చూడాలి.

### - 2028 అసెంబ్లీ ఎన్నికలకు రోడ్ మ్యాప్ రూపకల్పన

ప్రతి పార్టీకి అధికార పీఠం దక్కించుకోవడమే ప్రధాన లక్ష్యం. దక్షిణాది రాష్ట్రాల్లో కర్ణాటక ఒక్క రాష్ట్రంలోనే ఇప్పటి వరకు కాషాయపార్టీ అధికార పీఠాన్ని దక్కించుకుంది. ప్రస్తుతం అక్కడ బీజేపీ ప్రధాన ప్రతిపక్ష హోదాలో ఉంది. ఇక ఆ రాష్ట్రం మినహా మరే దక్షిణాది రాష్ట్రంలో బీజేపీ అధికారం దక్కించుకోలేకపోయింది. అయితే తెలంగాణ రాష్ట్రం ఆ పార్టీని ఊరిస్తోంది. గత శాసన సభ, పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు బీజేపీ నేతల్లో ఉత్సాహాన్ని నింపాయి. గట్టిగా కష్టపడితే తెలంగాణలో అధికార పీఠం దక్కించుకోవడం పెద్ద కష్టం కాదన్న అభిప్రాయంలో జాతీయ నేతలు ఉన్నారు. ఆ దిశగా పార్టీని నడిపించాల్సిన బాధ్యత ఇప్పుడు కొత్త సారథిదే. అయితే ఇప్పటికిప్పుడు అనుకున్న ఫలితాలు రాకున్నా, రానున్న రోజుల్లో మరింత పటిష్టమైన పార్టీగా బీజేపీని నిలబెట్టడం, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పార్టీని నడపడం కీలకమైన లక్ష్యాలు. అయితే ఈ విషయంలో నూతన సారథి రాంచందర్ రావు తనదైన ముద్ర వేస్తారా లేదా అన్నది మాత్రం వేచి చూడాలి.

---

# వేములవాడ-గంగాధర బస్సు ప్రారంభం అభినందనీయం

### - యూత్ కాంగ్రెస్ జిల్లాధ్యక్షులు: డాక్టర్ కౌడగాని వెంకటేష్





**బోయినిపల్లి, (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని దేశాయిపల్లి, రత్నంపేట, రామన్నపేట గ్రామాల మీదుగా వేములవాడ-గంగాధర రూట్‌లో బస్సు సర్వీసు సౌకర్యాన్ని కల్పించడంతో ఆయా గ్రామస్తులకు గొప్ప ఊరటనిచ్చిందని యూత్ కాంగ్రెస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు డాక్టర్ కౌడగాని వెంకటేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఇప్పటివరకు వేములవాడ, గంగాధరకు వెళ్లడానికి ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా రోగులు, విద్యార్థులు, వృద్ధులకు ప్రయాణం కష్టతరంగా మారింది. ఇప్పుడు కొత్తగా ఏర్పాటు చేసిన బస్సు సౌకర్యం వల్ల ప్రజలకు ఎంతో ఊరట కలుగుతోంది. ఈ సౌకర్యం కోసం విశేషంగా కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం, వేములవాడ డిపో మేనేజర్ బోనాల శ్రీనివాస్ లకు యువత తరఫున,ఆయా గ్రామాల ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ఇది సామాన్య ప్రజల కోసం తీసుకున్న గొప్ప నిర్ణయం" అని డక్6కౌడగాని వెంకటేష్ అభిప్రాయపడ్డారు.

# తండ్రికి తగ్గ తనయుడు..! కార్తీక్ సామాజిక సేవల్లో ముందంజ అభినందనీయం..!!

### - వాసవీ అన్నపూర్ణ సత్రం నిర్వహకులు : తాటికొండ పవన్ కుమార్

### - ఆది కార్తీక్ పుట్టినరోజు సందర్భంగా పేదలకు దుప్పట్లు,స్వీట్లు పంపిణీ





**వేములవాడ, (ప్రశ్న న్యూస్)** వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తనయుడు ఆది కార్తీక్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని బుధవారం "వాసవీ అన్నపూర్ణ సత్రం" నిర్వాహకులు తాటికొండ పవన్ కుమార్ ఆధ్వర్యంలో మానవ సేవను మహత్తరంగా గుర్తించి,పేదలకు దుప్పట్లు, స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తాటికొండ పవన్ కుమార్ మాట్లాడుతూ "సేవే శ్రేయస్సు అనే భావనతో చిన్న వయసులోనే ఆది కార్తీక్ తండ్రి అడుగుజాడల్లో పయనించడం అభినందనీయం,ఈ తరం యువతకు కార్తీక్ ఒక స్ఫూర్తిగా నిలుస్తాడు,"అని,తన తండ్రి బాటలోనే నిత్యం ప్రజా సేవలో నిమగ్నమవుతూ, వేములవాడ పట్టణాభివృద్ధి కి పాటుపడటంలో వేములవాడ రాజన్నదివ్యాశీస్సులతో వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని,ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొంటి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, మాజీ కౌన్సిలర్ ఇప్పప్పుల అజయ్, కాంగ్రెస్ నాయకులు ముప్పిడి శ్రీధర్, ముంజ ఉమేందర్, చంద్రశేఖర్, కోడం గణేష్, బీసీ సెల్ నాయకులు నేరెళ్ల రాము, మైనారిటీ నాయకులు అక్రమ్ వలి, మైలారపు రాము, ఊరెడ్డి ప్రవీణ్ తదితరులు పాల్గొని ఆది కార్తీక్ సేవా నిరతిని కొనియాడారు.పేదల ముఖాల్లో చిరునవ్వులు మెరిపించిన ఈ కార్యక్రమం ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. యువత సేవా మార్గంలో అడుగులు వేయాలని తాటికొండ పవన్ కుమార్ పిలుపునిచ్చారు.

# పీవీఎన్ మాధవ్ ని అభినందించిన కోలా ఆనంద్ భారతీయ జనతా పార్టీ



**శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)** నూతన అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ని అభినందించిన కోలా ఆనంద్ భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షునిగా శ్రీ పోకల వంశీ నాగేంద్ర మాధవ్ ఎన్నికైన సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ వారిని సభలో ఆత్మీయంగా అభినందించారు. విజయవాడలోని ఎస్ ఎస్ కన్వెన్షన్ హాల్ నందు జరిగిన రాష్ట్ర అధ్యక్షుని ఎన్నిక జరిగిన సభలో బిజెపి ఎమ్మెల్యేలు, ఎంపీలు,ఎమ్మెల్సీలు జిల్లా అధ్యక్షులు మరియు బిజెపి నాయకులతో కలిసి కోలా ఆనంద్ పాల్గొని అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. మాధవ్ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని రాష్ట్రాభివృద్ధి కోసం తమవంతు కృషి చేసి విజయవంతం కావాలని కోలా ఆనంద్ ఆకాంక్షించారు.

# కూటమి ప్రభుత్వ సుపరిపాలనను వివరిస్తూ ఇంటింటికి వెళ్లిన టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురువారెడ్డ



**శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)** తొట్టంబేడు కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన సుపరిపాలనను ఇంటింటికి వెళ్లి వివరించిన టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో సాధించిన అభివృద్ధి అమలు చేసిన సంక్షేమ పథకాల కరపత్రాలను చేపట్టి అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా బుధవారం ఏర్పేడు మండలంలోని బండారుపల్లి గ్రామంలో ఇంటింటికి వెళ్లారు.ఈ సందర్భంగా రెడ్డి వారి గురువారెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు,సూపర్ సిక్స్ హామీలు అమలు చేపడుతున్న అభివృద్ధి పనుల గురించి వివరించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మొదటి ఏడాదిలోనే అమలు చేసి ప్రజల్లో విశ్వాసం పొందిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లు,తల్లికి వందనం నిధులతో లబ్ధిదారులు చాలా సంతోషంగా ఉన్నారని.. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయనున్నట్లు చెప్పారు. ప్రతి ఇంటి వద్ద మహిళలు, వృద్ధులతో ప్రత్యేకంగా మాట్లాడి వారి సమస్యలను యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకొని సౌర విద్యుత్ ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ కన్వీనర్లు శివశంకర్ రెడ్డి శ్రీకాళహస్తి నియోజకవర్గమహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి యూనిట్ ఇంచార్జ్ మునేయ్య విద్యా కమిటీ చైర్మన్ చెంచు రెడ్డి పార్టీ నాయకులు నాదమునిశెట్టి మురళి యాదవ్ శంకర్ రెడ్డి ధనంజయలు గురవయ్య యాదవ్ మునికృష్ణ యాదవ్ బాలకృష్ణ వెంకటేష్ శివ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# వేములవాడ లో చతుర్వేద స్మార్త పరీక్షలు

### - రాజన్నాలయ ఇంచార్జి ఈఓ : రాధాభాయి




**వేములవాడ, (ప్రశ్న న్యూస్)** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన శ్రీ రాజరాజేశ్వర వేద ఆగమ సంస్కృత విద్యాలయ ట్రస్టు - వేద పాఠశాల ద్వారా నేడు గురువారం నుండి ఈనెల 06 వరకు శ్రీ పార్వతీ రాజరాజేశ్వర అఖిలభారత వేద శాస్త్ర స్మార్త ఆగమ విద్వత్ సదస్సు - చతుర్వేద స్మార్త పరీక్షలు నిర్వహించబడుతున్నాయని ఆలయ ఇంచార్జి ఈఓ రాధాభాయి వెల్లడించారు.

# శ్రీ శ్రీద్రౌపతి సమేత ధర్మ రాజుల స్వామి వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి, డి.ఎస్.పి నరసింహమూర్తి



**శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్)** పట్టణంలోని శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ద్రౌపది సమేత ధర్మరాజస్వామి అలయంలో వార్షికబ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని ద్రౌపదీదేవి కల్యాణోత్సవం నేటి ఉదయం నైనానందకరంగా వైభవంగా నిర్వహించారు. ద్రౌపది కల్యాణం కన్నులపండువగా సాగింది. భక్తుల విశేష సంఖ్యలోపాల్గొని వేడుకను తిలకించారు. అనంతరం శ్రీకాళహస్తి డిఎస్పి నరసింహమూర్తి, శ్రీ కాళహస్తి దేవస్థానం డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి తో కలిసి 4వ తేదీ నిర్వహించే అర్జున తపస్మాన్ ,మరియు ఆరవతేదీనా నిర్వహించే అగ్నిగుండ మహోత్సవానికి కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ వేడుకల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా పకడ్బందీగా పోలీసు వ్యవస్థతో గట్టి బందోబస్తు నిర్వహించేందుకు ఏర్పాట్లలో పర్యవేక్షించారు. డి.ఎస్.పి నరసింహమూర్తి మాట్లాడుతూ. శ్రీకాళహస్తి దేవస్థానం అనుసంధానమైన ద్రౌపతి సమేత ధర్మరాజుల స్వామి దేవస్థానం నందు జూన్ 27వ తేదీ నుంచి జూలై 09వ తేదీ వరకు నిర్వహింపబడే తిరణాలలో అత్యంత ముఖ్యమైన ఘట్టాలు 4వ తేదీ అర్జున తపస్ మన్ మరియు ఆరవ తేదీన నిర్వహించే అగ్నిగుండ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. ఈ ప్రపంచంలో నేపథ్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగనివ్వకుండా పగడ్బందీగా బందోబస్తు నిర్వహించేందుకు కార్యాచరణ చేపడుతున్నామన్నారు. ఈ వేడుకలలో భక్త సమూహంలో కొంతమంది దొంగలు వారి చేతివాటం చూపించేందుకు ఉంటారని ,అలాంటి వారిపై తమ పోలీస్ వ్యవస్థ గట్టి దృష్టి సారిస్తుందని ,భక్తులు కూడా తమ తమ విలువైన వస్తువులను జాగ్రత్తగా చూసుకుంటూ ఉండాలని ఆయన భక్తులను కోరారు

# అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన



**చందుర్తి,(ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా,చందుర్తి మండలంలోని బండపల్లి గ్రామంలో ఉన్న అంగన్వాడీ రెండవ కేంద్రంలో బుధవారం అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రాసనం చేయడంతో పాటు,గర్భిణులకు, బాలింతలకు బాలామృతంను పంపిణీ చేశారు. సబ్‌సెంటర్ పరిధిలో గర్భిణుల ఆరోగ్య పరీక్షలు కూడా నిర్వహించగా, స్థానిక ప్రజలు సానుకూల స్పందన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు బుర్ర రేణుక, న్యాత పద్మ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇంచార్జి నవ్యజ్యోతి, ఏఎన్ఎం వజ్ర, ఆశా కార్యకర్తలు రమణ, వసంతలతో పాటు పిల్లల తల్లులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కోరలు చాచిన అవినీతి..
# కత్తిరిస్తున్న ఏసీబీ

- ఏసీబీ శాఖకు వన్నె తెస్తున్న డీజీ విజయ్ కుమార్
- ఏసీబీ పనితీరుపై తెలంగాణ ప్రజల అభినందనల వెలువలు
- కోట్లకు పడగలెత్తిన అవినీతి అధికారులు చాలా మందే వాళ్ల సంగతి ఏమిటి.?
- ఫిర్యాదు చేసిన వారిపై దాడులు చేస్తే మరిన్ని తిమింగలాలు ఏసీబీ వలలో పడవచ్చు
- రెడ్ హ్యాండెడ్ గా దొరకకుండా అక్రమాస్తులు సంపాదిస్తున్న అనేక మంది ప్రభుత్వ ఉద్యోగులు

**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో అవినీతి నిరోధక శాఖ దూకుడు పెంచింది. 2025 సంవత్సరంలో గత ఆరు నెలలుగా పరిస్థితులను చూస్తుంటే ప్రతిరోజు అవినీతి ప్రభుత్వ ఉద్యోగులకు ఎక్కడో ఒక దగ్గర ఏదో ఒక ప్రభుత్వ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారుల దాడులు అన్న వార్తలు పతాక స్థాయిలో వినిపిస్తున్నాయి. ఏసీబీ అధికారులు ప్రభుత్వానికి పత్రికలకు విడుదల చేసిన నివేదికలో కూడా కేసుల తీరు చూస్తుంటే ఏసీబీ ని అభినందించకుండా ఉండలేకపోతున్నా వాళ్ల పనితీరుకు జర్నలిస్టుల తరపున కూడా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి ఏసీబీ అధికారులు జనవరి నుండి జూన్ వరకు జరిగిన కేసులు వాటికి సంబంధించిన వివరాలతో విడుదల చేసిన పూర్తి వివరాలు ఒకసారి చూద్దాం



### ఆరునెలల్లో రూ.కోట్ల కొద్దీ అక్రమాస్తుల స్వాధీనం..

తెలంగాణ అవినీతి నిరోధక శాఖ(అనిశా) దూకుడు పెంచింది. 2025 జనవరి నుంచి జూన్ వరకు ఆరు నెలల్లో 126 అవినీతి కేసులను నమోదు చేసింది. ఈ కేసుల్లో 125 మంది ప్రభుత్వ ఉద్యోగులను అరెస్టు చేసి, జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. ఈ కాలంలో రూ.27.66 కోట్ల విలువైన ఆస్తులను గుర్తించారు. లంచాలు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడుతూ 80 కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల్లో వివిధ శాఖల నుంచి రూ.24.57 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఒక్క జూన్ నెలలోనే రూ.3.43 లక్షలు సీజ్ చేశారు. మరోవైపు ఆర్‌టీఏ చెక్‌పోస్టులు, సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలపై ఆకస్మిక తనిఖీల్లో రూ.2.72 లక్షల అక్రమ నగదు స్వాధీనం చేశారు. 8 ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో రూ.13.50 లక్షలు స్వాధీనం చేసుకోగా, మరో రూ.5.22 కోట్ల విలువైన ఆస్తులను గుర్తించారు. ఇవే కాకుండా అదనంగా, 14 క్రిమినల్ మిస్‌కండక్ట్ కేసులు, 10 రెగ్యులర్ ఎంక్వైరీలు, 11 ఆకస్మిక తనిఖీలు, 3 డిస్ట్రిక్ట్ ఎంక్వైరీలు నమోదయ్యాయి. ఒక్క జూన్‌లోనే 31 కేసులు నమోదు కాగా అందులో 15 ట్రాప్ కేసులు, 2 ఆస్తుల కేసులు, 3 మిస్‌కండక్ట్ కేసులు నమోదయ్యాయి. గడిచిన ఆరు నెలల్లో 129 కేసులను ఫైనలైజ్ చేసి ప్రభుత్వానికి నివేదికలు పంపగా, జూన్‌లో 11 కేసులు ఫైనలైజ్ అయ్యాయి. ఈ మేరకు ఏసీబీ వివరాలు విడుదల చేసింది.

# అనుమతి లేని అక్రమ కట్టడాలు

## టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ నిర్లక్ష్యం

- గుండ్లపోచంపల్లి పురపాలక సంఘంలో యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు
- ముడుపుల కోసమే మౌనమా.?
- గుండ్లపోచంపల్లిలో ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలే
- ప్రభుత్వ ఆదాయానికి పడుతున్న గండి
- సామాన్యుడు చిన్న ఇల్లు కట్టుకుంటే సవాలక్ష నిబంధనలు పెట్టే అధికారులు

"బడా బాబులు అక్రమంగా భారీ భవనాలు నిర్మిస్తున్న సంబంధిత టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ కన్నెత్తి చూడడం లేదని పలువురు గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలోని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలో అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే అడ్డుకోవాల్సిన అధికారులు వాటి జోలికి వెళ్లాలంటే జంకుతున్నారు. గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలో పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. జీ ప్లస్ 2 కి అనుమతులు తీసుకొని ఎలాంటి నిబంధనలు పాటించకుండా రోడ్డుని సైతం ఆక్రమించుకొని సెల్లార్లను తవ్వి జీ ప్లస్ 4, జీ ప్లస్ 5, అక్రమ అంతస్తులపై పెంట్ హౌస్ నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ క్రమంలో అక్రమ నిర్మాణాలు జోరు కొనసాగుతున్నాయి. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి నిర్మిస్తున్న అక్రమ భవన నిర్మాణాలను అరికట్టడంలో సంబంధిత శాఖ అధికారులు సైతం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు"





**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలోని అక్రమ భవనాలు, యదేచ్ఛగా నిర్మిస్తున్నప్పటికి గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ పట్టించుకోవడం లేదని విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే ఈ అక్రమ భవనాలు నిర్మించడంతో బిల్డర్లు రెచ్చిపోయి పురపాలక సంఘం అనుమతి లేకపోయినప్పటికి అంతస్థులకు పైగా భవనాలు నిర్మిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పురపాలక సంఘం అనుమతి తీసుకున్న తర్వాతనే భవనాలు నిర్మించాలి. కానీ ఇవేమి లేకుండానే అక్రమ నిర్మాణదారులు ఇష్టానుసారంగా భారీ భవనాలను నిర్మిస్తున్నారు. అక్రమ భవనాలు నిర్మిస్తే కఠిన చర్యలు తప్పవని పురపాలక సంఘం అధికారులు హెచ్చరిస్తున్నప్పటికి బిల్డర్లు తమ ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలను నిర్మిస్తున్నారనే ఆరోపణలు జోరుగా నిపిస్తున్నాయి. గృహ నిర్మాణం అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లో అనుమతి రాకుంటే వచ్చినట్లు భావించి ఇళ్లు నిర్మాణం చేపట్టిన అక్రమ నిర్మాణదారులపై చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత టౌన్ ప్లానింగ్ శాఖ సూపర్వైజర్ మామూళ్ల మత్తులో జోగుతూ అక్రమ నిర్మాణదారులకు వత్తాసు పలకడంతో ప్రభుత్వ ఆదాయానికి వారే దగ్గరుండి గండి కొట్టిస్తున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. పురపాలక శాఖ పరిధిలో గృహ నిర్మాణ అనుమతులను టీఎస్ బీపాస్ ద్వారా తీసుకుని ఆ తర్వాత నిర్మాణాలను చేపట్టాలని చట్టం తెలుపుతున్న టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ల అండదండలతో అవేమీ పట్టించుకోకుండా అనుమతులను తీసుకోకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. టీఎస్ బీపాస్ ద్వారా అనుమతి తీసుకోవాలంటే ఫోటోలు తీసి వీడియో రికార్డు చేసి పంచనామా చేస్తారు. కానీ ఇవేమీ పట్టించుకోకుండా గ్రౌండ్ ఫ్లోర్ తో పాటు రెండు అంతస్తులకు అనుమతి తీసుకుని అదనంగా రెండు,



ప్లాటుకు సంబంధించిన అన్ని ధ్రువీకరణ పత్రాలు ఉంటే సత్వరమే సంబంధిత అనుమతులు ఇస్తారు. ఆర్ అండ్ బీ అధికారులు స్థలాన్ని పరిశీలించి టౌన్ ప్లానింగ్ సిబ్బంది ధ్రువీకరణ పత్రాల పరిశీలన చేసి అన్ని సవ్యంగా ఉంటే పురపాలక శాఖ కమిషనర్ లాగిన్ కు పంపిస్తే సంబంధిత నిర్మాణానికి అనుమతి మంజూరు చేస్తారు. ఈ అనుమతి పొందిన మేరకే ఇంటి నిర్మాణం చేపట్టాల్సి ఉంటుంది. అనుమతి పొందిన ప్లాన్ ప్రకారం కాకుండా చట్టవిరుద్ధంగా ఇళ్ల నిర్మాణం జరిగితే మూడు రోజుల్లోనే ఆ ఇంటి నిర్మాణం కూల్చి వేసి నిర్మాణ ఆస్తి విలువలో 25 శాతం భవన నిర్మాణం యజమాని నుంచి సంబంధిత శాఖ వసూలు చేస్తారు. ఎల్ఆర్ఎస్ అనుమతులు లేకుండా నిర్మాణం చేపడితే నిషేధిత ఆస్తి జాబితాల్లో దాన్ని చేర్చి విద్యుత్, నల్లా కనెక్షన్ తో పాటు ప్రభుత్వం కల్పిస్తున్న ఇతర సేవలను నిలిపివేస్తారు. ఇళ్లను తనిఖీ చేసేందుకు వెళ్లినప్పుడు అనుమతులు అతిక్రమించి నిర్మిస్తే ఆ నిర్మాణానికి సంబంధించి మూడంతస్తుల వరకు నిర్మాణాలు చేపడుతున్నారు. ఇప్పటికైన గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలో చేపడుతున్న అక్రమ భవన నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవడంతో పాటు గుండ్లపోచంపల్లి టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ పై ఉన్నతాధికారులు క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని పలువురు గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం ప్రజలు కోరుతున్నారు.




# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో తెలంగాణ జనసమితి బృందం భేటీ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం నేతృత్వంలో సీఎంతో భేటీ అయిన తెలంగాణ జనసమితి నేతలు ప్రజా సమస్యలు, రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిణామాలపై నేతలు చర్చించారు. ఉద్యమకారులు, నిరుద్యోగులు, ఫీజు రీయింబర్స్మెంట్, రైతుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ప్రజా సమస్యల పరిష్కారానికి జనసమితి సూచనలను స్వీకరించడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పలు ప్రజా సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సమావేశంలో తెలంగాణ జనసమితి నేతలు సయ్యద్ బద్రుద్దీన్, అంబటి శ్రీనివాస్, గోపగాని శంకర్ రావు, కుంట్ల ధర్మార్జున్, బైరి రమేష్, పల్లె వినయ్ కుమార్, నిజ్జన రమేష్ ముదిరాజ్, ఆశప్ప, సలీం పాషా తదితరులు పాల్గొన్నారు.

# వైవాహిక జీవితం ఎంతో విలువైనది: ఎస్ హెచ్ ఓ

### కుటుంబంలోని సమస్యలను తీర్చుకోవాల్సింది భార్యాభర్తలే
### భార్య భర్తల ప్రవర్తన తీరు పిల్లలపై ఉంటుంది





**ఉప్పల్(ప్రశ్న న్యూస్)** సిడిఇడబ్ల్యు బృందం గురించి, ట్రై-కమిషనర్ లోని 30 కేంద్రాల గురించి, వారి సేవల గురించి, వాటిని ఎలా సంప్రదించాలో ఎస్‌హెచ్‌ఓ వివరించారు. వైవాహిక జీవిత విలువలు, సంబంధాన్ని కాపాడుకోవడానికి భార్యాభర్తలు చేసే ప్రయత్నాలను వివరించారు. భార్యాభర్తలు విడిపోవడం వల్ల తలెత్తే సమస్యల గురించి ఆయన వివరించారు. భార్యాభర్తల మధ్య విభేదాలకు కారణాలు, వాటిని పరిష్కరించే మార్గం, కుటుంబంలో మహిళల ప్రాముఖ్యతను వివరించారు. గృహ హింసకు గురైతే స్త్రీకి ఎలాంటి హక్కులు ఉంటాయి, వాటిని ఆమె ఎలా ఉపయోగించుకోవచ్చో తెలిపారు. కుటుంబంలో భార్యాభర్తల బాధ్యతలు తల్లిదండ్రులు పిల్లలతో ఎలా ఉండాలో, పిల్లలు, తల్లిదండ్రుల మధ్య సంబంధాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్ హెచ్ ఓ కుటుంబాల కోసం చాలా విలువైన మాటలను పంచుకున్నారు. నేడు జరుగుతున్న నేరాల గురించి, వాటి నుండి ప్రజలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో కూడా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.

# మంథని నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితి అధ్వాన్నం

- స్థానిక సమస్యలపై పట్టింపులేని అధికారులు, మంత్రి
- మంత్రి నియోజకవర్గం అయితే మాకేంటి అన్నట్లుగా అధికారుల నిర్లక్ష్యం
- స్థానిక సమస్యలను తీర్చడంలో పూర్తిగా విఫలమవుతున్న ప్రజాప్రతినిధులు



**మంథని (ప్రశ్న న్యూస్)** వర్షాకాలంలో అధికారుల నిర్లక్ష్యంతో రోడ్లపై నీరు నిలుస్తూ వాహనదారులకు, పాదాచారులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తున్నాయి. మంథని నియోజకవర్గంలోని చైతన్యపురి కాలని సిసి రోడ్ల పరిస్థితి దారుణంగా మారింది. మంత్రి నియోజకవర్గమైన సమస్యలు తీర్చడంలో అధికారులు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. శ్రీధర్ బాబు మంత్రి కాగానే తమ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆశించిన ప్రజలకు అడుగు అడుగున నిరాశే మిగులుతోంది స్థానిక సమస్యలపై మంత్రి దృష్టి సారించకపోవడంతో పాటు అధికారులు, సిబ్బంది సైతం స్థానిక సమస్యలను గాలికి వదిలేశారు. ఇంకేముంది అధికారులకు ఇదే అదనుగా సమస్యలపై కన్నెత్తి కూడా చూడడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. చైతన్యపురిలో సిసి రోడ్డుపై నీరు నిలిచి వాహనాలు పాదాచారులు రాకపోకలు సాగించడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై ఇప్పటికైనా అధికారులు ఈ సమస్యను తీర్చాలని స్థానిక సమస్యలపై దృష్టి సారించాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers".
H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588